
పెళ్లి సమయంలో సామాజిక మార్పు కోసం ఈ పామ్ప్లెట్ ను ప్రింట్ చేయదలుచుకున్న వారు మమ్మల్ని సంప్రదించండి

## పెళ్లి గురించి ప్రముఖమైన సూచనలు







## బిస్మిల్లాహ్ హిర్రహమాన్ నిర్రహీం

## పెళ్లి గురించి ప్రముఖమైన సూచనలు

పెళ్లి చేసుకునే సామర్థ్యం ఉన్న ప్రతి ఒక్కరు పెళ్లి చేసుకోవాలి అని ఆజ్ఞాపించబడింది. పెళ్లి చేసుకోవడం సున్నత్ (దైవప్రవక్త ﷺ ఆచారం). పెళ్లి సున్నత్ కు అనుగుణంగా చేసుకోవాలి. పెళ్లి అయ్యాక భార్యాభర్తలిద్దరూ ఒకరు ఇంకొకరి పట్ల గల బాధ్యతలు పూర్తిగా నిర్వర్తించాలి.

### A. పెళ్ళికి ముందు

పెళ్లి ప్రాముఖ్యత, ప్రభావం మరియు దాన్ని ప్రోత్సహించడం :

1. మనిషి పెళ్లి చేసుకున్నాక అతని సగ భాగం ఈమాన్ (అల్లాహ్ పై విశ్వాసం) పూర్తి అవుతుంది. మిగతా సగ భాగం ఈమాన్ కోసం అల్లాహ్ కు భయపడుతూ ఉండాలి. **(సహీహ్ ఉల్ జామె:6148)**

2. పెళ్లి నా ఆచారం, దీన్ని నిరాకరించిన వారితో

నాకు ఎలాంటి సంబంధం లేదు. **(సహీహ్ ఉల్ జామె:6807)**

3. పెళ్లి వల్ల దరిద్రం దూరమవుతుంది. **(సూరా నూర్:32)**

4. పెళ్లి వల్ల మనసుకు శాంతి లభిస్తుంది. **(సూరా రూమ్:21)**

5. పెళ్లి పూర్వపు ప్రవక్తల ఆచారం. **(సూరా రాడ్:38)**

6. పెళ్లి దైవప్రవక్త ముహమ్మద్ ﷺఆచారం. **(సహీహ్ ఉల్ జామె:6807)**

7. పెళ్లి సగ ధర్మం (దీన్). **(సహీహ్ ఉల్ జామె:430)**

8. చెడు అలవాట్ల నుండి రక్షణ కోసం పెళ్లి చేసుకుంటే దైవ సహాయం లభిస్తుంది. **(తిర్మిజి:1655, సహీహ్)**

9. పెళ్లి ద్వారా ప్రేమ వాత్సల్యం పొందగలము. **(ఇబ్నె మాజహ్:1847, సహీహ్)**

10. పవిత్రమైన భార్య ప్రపంచంలో అన్నిటికంటే ఉన్నతమైనది. **(ముస్లిం:1467)**

11. పవిత్రమైన భార్య దొరకడం అదృష్టం. **(సహీహ్ తర్గీబ్:1914)**

**పెళ్లి వల్ల లాభాలు :**

1. పెళ్లి వల్ల క్రూరత్వం మరియు మానవత్వం మధ్య తేడా తెలుస్తుంది.

2. కర్తవ్యం పట్ల అవగాహన.

3. పెద్ద పెద్ద జబ్బుల నుండి సమాజానికి ముక్తి లభిస్తుంది.

4. పవిత్రత.

5. మనసుకు శాంతి.

6. కోరికల నుండి రక్షణ.

7. మానవజాతి తరాల రక్షణ.

8. మానవజాతి తరాల పెరుగుదల.

9. కర్తవ్య అవగాహన కలుగుతుంది.

10. భార్యాభర్తల మధ్య ప్రేమానురాగాలు.

11. దయ కారుణ్యాలు.

12. భార్యాభర్తలు ఒకరికొకరు వస్త్రాల వంటి వారు. **(సూరా బఖర:187)**

అంటే ఒకరి తప్పులను మరొకరు దాచుతారు మరియు ఒకరికొకరు అందానికి కారణం.

13. ప్రళయ దినం నాడు తన జాతి వృద్ధిపై దైవప్రవక్త ﷺ ఆనందిస్తారు.

14. ఇస్లాం ధర్మం పెంపొందించబడుతుంది.

15. సన్యాసత్వం నుండి విముక్తి.

16. సున్నత్ (దైవప్రవక్త ﷺ ఆచారం) పై అనుసరించే అవకాశం.

## పెళ్ళికూతురు లక్షణాలు మరియు పెళ్లి విషయంలో తీసుకోవలసిన కొన్ని జాగ్రతలు :

1. ధర్మావగాహన కలిగి ఉండాలి. **(బుఖారీ:5090)**

2. ఉన్నత వాతావరణం -----------

3. బుద్ధిమంతురాలు.

4. జీవిత ధ్యేయాన్ని తెలుసుకోవడం.

5. ధార్మిక విద్య --------

6. భార్యను పోషించే బాధ్యతను తీసుకోవడం.

7. పెళ్ళికి ముందు చూడడం. **(సూరా నిసా:3)**

8. పవిత్రంగా ఉండడం, అపవిత్రతకు దూరంగా ఉండడం.

9. ఇస్తెఖారా.

10. సలహా.

11. దుఆ (వేడుకోలు).

12. మధ్య మార్గం.

13. అల్లాహ్ పై నమ్మకం ఉంచి వనరులను వెదకడం.

14. పిల్లల్ని కన గలే స్త్రీ (వంశం ద్వారా తెలుస్తుంది).

15. దోషాలను మరియు అంటు వ్యాధులను దాచిపెట్ట రాదు.

16. పరిస్థితికి అనుగుణంగా మెలగడం, కోరికలను వెంబడించకూడదు.

17. సలహా ఇచ్చేవారు సత్యాన్ని పలకాలి.

18. పెళ్లి విషయంలో చాడీ చెప్పడం అధర్మం కాదు. పెళ్లి విషయంలో ప్రతి మంచి విషయాన్ని మరియు ప్రతి చెడు విషయాన్ని తెలియజేయాలి. దీని వల్ల ఆలోచించి సరిఅయిన నిర్ణయం తీసుకోగలుగుతారు. లేకుంటే తర్వాత పెళ్లి సంబంధం తెగిపోయే అవకాశం ఉంటుంది. **(ఖూలూ ఖౌలన్ సదీదా)**

19. యోగ్యత, సామర్థ్యం.

20. చిన్న వారిపై ప్రేమ, దయ మరియు పెద్దలను గౌరవించే వారు అవుతారు.

21. ధర్మం (ఇస్లాం) కోసం త్యాగాలు చేసేవాడు.

22. ఒకరినొకరు చూసుకునే వాడు.

23. బీదవారు మరియు అగత్యపరులను చూసుకునే వాడు.

24. అఖీద (విశ్వాసం), షిర్క్ మరియు బిదాత్ (బహుదైవారాధన మరియు ధర్మంలో కొత్త పోకడలు) లకు దూరం. మంచి కార్యాలు చేసేవాడు, చెడు అలవాట్లకు దూరంగా ఉండేవాడు.

25. జ్ఞానం, కర్మలు, ఇతరులను ఇస్లాం వైపు పిలవడం, వారిని సవరించడం మరియు ఓపిక చూపడం.

26. arabic text **(ఇబ్నె హిబ్బాన్:4163, సహీహ్ ఉల్ జామె:660)**

తర్జుమా : "స్త్రీ ఐదు పూటలు నమాజ్ చేసే, రంజాన్ ఉపవాసాలు పాటించే, తన మర్మాంగాలను రక్షించుకొనే, తన భర్తకు విధేయంగా ఉండే – వారికి ఇలా అనబడుతుంది : స్వర్గపు ద్వారాల్లో మీకు నచ్చిన ద్వారం గుండా స్వర్గంలో ప్రవేశించండి."

27. పెళ్ళికొడుకు భార్యాబిడ్డలను పోషించే అర్హత కలిగి ఉండాలి.

28. లా తజారోహన్, షరీయత్ ప్రకారం, ఎలాంటి విధమైన హాని కలిగించకూడదు, --------- లోపాలను దాచి హాని కలిగించడం, అంటే నపుంసకుడు ఇత్యాది. మతూల్ కతబ్ లేదా ఉలమా ఎ రాసిఖీన్ ను సంప్రదించండి.

## ఇస్తెఖారా ప్రాధాన్యత మరియు అవసరం :

ఏదైనా విషయంలో మంచిని కోరడాన్ని ఇస్తెఖారా అంటారు. సలాతుల్ ఇస్తెఖారా అంటే, మనిషి ఉదయం లేదా రాత్రి ఏ సమయంలోనైనా రెండు రకాతులు నమాజ్ చదవాలి, దీనిలో సూరా ఫాతిహా తర్వాత ఏదైనా సూరా చదివి నమాజ్ ముగించాలి. ఆ తర్వాత అల్లాహ్ ను కొనియాడి, దైవప్రవక్త ﷺ పై దరూద్ చదివి, సహీహ్ బుఖారీ లో జాబెర్ రజిఅల్లాహుఅన్హు సూచించిన దుఆ చదవాలి :

**అన్ జాబిరి రజిఅల్లాహుఅన్హు, ఖాల్ : కానన్ నబియ్యు ﷺ యుఅల్లిమునా లిస్ తిఖారా ఫిల్ ఉమురి కుల్లిహా, కాసూ్సరతీ మినల్ ఖుర్ఆనీ : ఇజా హమ్మ బిల్ అమరి ఫలయరక రకాతైన్, సుమ్మ యఖూల్ :**

**{అల్లాహుమ్మ ఇన్నినీ అస్ తఖీరుక్ బి ఇల్మిక్, వ అస్ తఖ్దీరుక్ బి ఖుద్రతిక్, వ అస్ అలుక మిన్ ఫజ్లికల్ అజీం, ఫ ఇన్నక తఖ్దిరు వలా అఖ్దిరు, వ తాలము వలా ఆలము, వ అంత అల్లాముల్ ఘుయూబ్, అల్లాహుమ్మ ఇన్ కుంత తాలము అన్న**

**హాజల్ ఉమ్ర్ ఖైరున్ లి ఫి దీని వ మాశి వ ఆఖిబిహి ఉమరి, ఔ ఖాల ఫీ ఆజిలి అమరి, వ అజ్లిహి, ఫఖ్ దురహు లీ, వ ఇన్ కుంత తాలము అన్నా హాజల్ అమ్ర్ షర్ర్ లీ ఫి దీనీ వ మాషీ వ ఆఖిబిహి ఉమరి, ఔ ఖాల ఫీ ఆజిలీ అమరీ, వ అజ్లిహి, ఫఖ్ దురహు లీ, వ ఇన్ కుంత తాలము అన్న హాజల్ అమ్ర్ షర్ర్ లీ ఫీ దీని వ మాషీ వ ఆఖిబిహి అమరీ , ఔ ఖాల ఫీ ఆజిల్ అమరి, వ అజలిహి ఫసరిఫ్హు అన్ని వస్ రిఫ్ని అన్హు, వఖదుర్ లిల్ ఖైర్ హైసు కాన్, సుమ్మ రజిని బిహి} వయుసమ్మీ హాజతహ్." (బుఖారీ:6382)**

జాబెర్ రజిఅల్లాహుఅన్హు ఉల్లేఖించారు, దైవప్రవక్త ﷺ మమ్మల్ని ప్రతి విషయంలో ఇస్తేఖారా చేయమని బోధించారు, ఖుర్ఆన్ సూరా లాగా (దైవప్రవక్త ﷺ ఇలా ప్రవచించారు)  మీలో ఎవరైనా ఏదైనా పని చేయాలని సంకల్పించినప్పుడు (తప్పకుండ దాన్ని చేయాలని ఇంకా నిర్ణయించుకోనప్పుడు) రెండు రకాతులు నఫిల్ నమాజ్ చేసి, ఈ దుఆ చేయాలి : ఓ అల్లాహ్ ! నేను మంచిని కోరుతున్నాను, నీవు జ్ఞానం కలవాడవు, నాకు జ్ఞానం లేదు, నీకు దాగి ఉన్న అన్ని విషయాలు తెలుసు, ఓ అల్లాహ్ ! ఈ కార్యం నా కోసం, నా ధర్మం (ఇస్లాం) కోసం, నా జీవితం కోసం,

నా పరిణామం కోసం మంచిది కానిచో, లేదా ఈ వచనాలు పలకాలి, “ఫీ ఆజిల్ అమ్రి వ ఆజిలహ్” నా నుండి దీన్ని మరలింపజేయి మరియు నన్ను దాని నుండి మరలింపజేయి మరియు నా కోసం మంచిని వరింపజేయి, అది ఎక్కడ ఉన్నా సరే మరియు నాకు సంతృప్తి పరుచు (ఈ దుఆ చేస్తున్నప్పుడు) మన అవసరాన్ని తెలియజేయాలి.

1. మనిషికి ఏదైనా అత్యవసర పరిస్థితి

ఏర్పడినప్పుడు వెంటనే ఇస్తెఖారా సంకల్పం చేసుకోవాలి.

2. నమాజ్ కోసం చేసినట్టు పూర్తిగా వజూ చేయాలి.

3. ఫర్జ్ నమాజ్ కాకుండా రెండు రకాతుల నమాజ్ చదవాలి.

4. నమాజ్ పూర్తి చేసి ఇస్తెఖారా దుఆ చదవాలి.

5. దుఆ మొదట్లో అల్లాహ్ ను కొనియాడి, దైవప్రవక్త ﷺ పై దరూద్ చదవాలి.

## సలాతుల్ ఇస్తెఖారా గురించి కొన్ని సూచనలు :

1. ఉదయం సాయంత్రం ఎప్పుడైనా ఇస్తైఖారా చేయవచ్చు.

2. సలాం చేశాక (నమాజ్ ముగించాక) ఇస్తైఖారా చేయాలి, సలాం కు ముందు కూడా చేయవచ్చు, దీన్ని ఇబ్నె తైమియా ధ్రువీకరించారు.

3. ఇది సున్నత్, ఫర్జ్ (అనివార్యం) కాదు.

4. మనసుకు శాంతి కలగనంత వరకు ఇస్తైఖారా చేయవచ్చు.

5. దైవప్రవక్త మూడు సార్లు దుఆ చేసేవారు, కావున మూడు సార్లు చేయాలనుకుంటే చేయవచ్చు, ఒక్కసారి కూడా సరిపోతుంది.

6. ఇస్తైఖారా ద్వారా ప్రతి చిన్న పెద్ద సమస్యకు పరిష్కారం లభిస్తుంది.

7. భవిష్యత్తులో మార్గదర్శకం మరియు అల్లాహ్ సహాయం లభిస్తుంది.

8. ఇస్తైఖారా చేసేవారు మరియు ఇతరులతో సలహా తీసుకునే వారు పశ్చాత్తాపం చెందరు.

9. ఇస్తైఖారా జవాబు మంచిగా ఉంటే ద్రాక్ష పండ్లతో లేదా ముళ్ళతో వస్తుందనేది నిరాధారం.

10. తెల్ల వస్త్రాలలో నమాజ్ మరియు తెల్ల వాటిపై నిద్రపోవడం అనేది కూడా నిరాధారం.

11. ఇస్తెఖారా తర్వాత మనసుకు శాంతి లభిస్తుంది అన్న హదీసు నిరాధారమైనది. ఇబ్నె తైమియా గారి ఇస్తెఖారా దుఆ లోని --------------------- వచనాల ద్వారా ఇది సత్యం అని తెలుస్తుంది, అంటే మనసుకు శాంతి లభించడం కూడా ఒక సంకేతం, వల్లాహు ఆలం (అంతా అల్లాహ్ కే తెలుసు).

12. ఇస్తెఖారా కు సంకేతం మనశ్శాంతి కూడా, కాని దాన్నే సంకేతంగా భావించి ఇతరులతో సలహా తీసుకోకపోవడం తప్పు. ఎందుకంటే మనశ్శాంతి హదీసు కూడా నిరాధారమైనది.

13. ఇస్తెఖారా సంకేతాలు అనేకం :

1) మనశ్శాంతి 2) అటు వైపు మనసు మొగ్గడం 3)

పనులు జరుగుతూ పోతాయి.

14. ఇస్తెఖారా కు ముందు ఇతరుల సలహా తీసుకోవాలి, సలహా తీసుకునే వారి వద్ద రెండు సుగుణాలు ఉండాలి : 1) ఇతరుల మంచి కోరేవారు, 2) విద్యావంతులు (ధార్మిక జ్ఞానం కలవారు).

15. ప్రతి ముస్లిం పై మరో ముస్లింకు 6 హక్కులు ఉంటాయి, అందులో మంచి సలహా ఇవ్వడం కూడా ఒక్కటి. --------------------- **(సహీహ్ ముస్లిం:2162)**

**తర్జమా :** అబూ హురైరహ్ రజిఅల్లాహుఅన్హు ఉల్లేఖించారు, దైవప్రవక్త ﷺ ఇలా ప్రవచించారు : "ఒక ముస్లిమ్ పై మరో ముస్లింకు 6 హక్కులు ఉన్నాయి. ఓ దైవప్రవక్తా! అవి ఏంటి, అని ప్రజలు అడిగారు. దైవప్రవక్త ﷺ ప్రవచించారు : నీవు ముస్లిం ను కలిసినప్పుడు అతనికి సలాం చేయాలి మరియు అతడు నిన్ను తన ఇంటికి ఆహ్వానిస్తే వెళ్ళాలి మరియు నీతో సలహా కోరినప్పుడు ఉహిత సలహా ఇవ్వాలి మరియు అతను తుమ్మినప్పుడు, 'అల్హందులిల్లాహ్' అంటే, నీవు జవాబుగా 'యర్ హము కల్లాహ్' అనాలి మరియు అతడు అనారోగ్యానికి గురైతే అతణ్ణి పరామర్శించడానికి వెళ్ళాలి మరియు మరణించినప్పుడు అతని జనాజా లో పాలుపంచుకోవాలి."

16. ఇస్తెఖారా తర్వాత కూడా సాఫల్యం పొందక పోతే, దాని జవాబు : 1) అల్లాహ్ వివేకము, 2) కొన్ని సార్లు

దుఆ మనకు పరలోకంలో పుణ్యంగా లభిస్తుంది, 3) ముస్లిం చెడు సమయంలో అల్హందు లిల్లాహ్ అలా కుల్లి హాల్ మరియు ఖద్దరల్లాహ్ / మాషా అల్లాహ్ అనాలి కష్టకాలంలో, ఇలా అయి ఉంటే ఇలా అయ్యేది కాదు అని అనకూడదు మరియు మంచి సమయంలో అల్హందులిల్లాహ్ అనాలి.

- పెళ్ళికి ముందు ఎవరితో పెళ్లి చేసుకోవచ్చో మరియు ఎవరితో చేసుకోకూడదో తెలుసుకోవడం చాలా అవసరం. మహ్రం ఎవరో, ఎవరు మహ్రం కారో కూడా తెలుసుకోవాలి.
- మహ్రం మరియు మహ్రం కాని వారి వివరణ :
అబ్దీ మహ్రమాత్ : ----------- **(నిసా:23)**
1) నస్బ్ మహ్రమాత్ (ఏడు ఉన్నాయి) : తల్లులు, కూతుళ్ళు, సోదరి, మేనత్తలు, పిన్నులు, సోదరుని కూతురు మరియు సోదరి కూతురు.
2 ) రజయీ మహ్రమాత్ (ఏడు ఉన్నాయి) :

రజయీ తల్లులు, రజయీ కూతుళ్ళు, రజయీ సొదరీమణులు, రజయీ మేనత్తలు, రజయీ పిన్నులు, రజయీ సోదరుని కూతుళ్ళు, రజయీ సోదరి కూతుళ్ళు.
3) భార్య  పరివారపు మహ్రమాత్ (నాలుగు ఉన్నాయి) : భార్య తల్లి, కోడలు, తండ్రి భార్య మరియు రబీఅ.
4) లాన్ : ఏ పురుషుడు లేదా స్త్రీ తో ఒకసారి లాన్ అయ్యిందో. **(అబూ దావూద్:2250)**

- మౌఖిఖీ మహ్రమాత్ :
1) ఇద్దరు సొదరీమణులను ఒకేసారి వివాహంలో ఉంచడం. **(నిసా:23)**

2) భార్య తో సహా తన అత్తను లేదా పిన్నిను

ఒకేసారి వివాహంలో ఉంచుకోవడం.
**(బుఖారీ:5108)**
3) మన్కూహ్ (ఇతరుల వివాహంలో ఉన్న స్త్రీ).
4) మూడు సార్లు తలాఖ్ ఇచ్చిన స్త్రీ, ధర్మప్రకారం (సహరీయత్) హలాల్ కానంత వరకు. **(సూరా బఖర:230)**
**నోట్ :** ఒకే సమయంలో ఒకేసారి మూడు తలాఖ్ లు ఇవ్వడం ఇస్లామీ షరీయత్ (ధర్మం) ప్రకారం నిషేధం, నిషేధం, నిషేధం.
5) ముస్లిమేతర పురుషుడు లేదా గ్రంథమేతర స్త్రీ తో వివాహం. **(సూరా బఖర:221)**
6) ఒకే సమయంలో నలుగురు కంటే ఎక్కువ భార్యలు. (దైవప్రవక్త ﷺ ను అనుసరించే వర్గం వారు) **(సూరా నిసా:3)**
7) ఇహ్రాం (హజ్ లేదా ఉమ్రహ్ సమయంలో ధరించే వస్త్రం) స్థితిలో పెళ్లి. **(ముస్లిం:1409)**
8) దుష్టుడు పశ్చాత్తాపం చెందనంత వరకు. **(సూరా నూర్:3)**

- వివాహం లో నిషేధించబడ్డ రకాలు :

1) ముత్తా వివాహం. **(బుఖారీ:5115)**

2) తహ్లీల్ / హలాల్ వివాహం. **(తిర్మిజి:1120)**

3) షగర్ వివాహం లో నిషేధితమైనది. **(ముస్లిం:1415)**
4) మూతద వివాహం. (ఇద్దత్ [భర్త మరణించాక పాటించిన దినాలు] లో ఉన్న స్త్రీ). **(సూరా బఖర:235)**
5) బలవంతమైన వివాహం. **(సూరా బఖర:256)**

- వివాహానికి ముందు కొన్ని సలహాలు మరియు సూచనలు :

1) ఇతరుల పెళ్లి సంబంధంపై మన పెళ్లి సంబంధం పంపడం నిషేధం. **(బుఖారీ:5142)**
2) వివాహంలో అనవసర ఆలస్యం మంచిది

కాదు.
3) నిశితార్థం అంటే కేవలం పెళ్ళికి సంకల్పించుకోవడం మాత్రమె, ఇతర దురాచారాలకు దూరంగా ఉండాలి, ముఖ్యంగా పెళ్లి కొడుకుకు బంగారపు ఉంగరము ఇవ్వడం మరియు వైభవంగా విందు భోజనం ఏర్పాటు చేయడం లాంటివి నిషేధం, పెళ్లిని భారంగా చేసే ఇలాంటి దురాచారాలు నిషేధితం.

4) అకారణంగా నిశ్చితార్థాన్ని విరగ్గొట్టడం, వచన భంగం లాంటిది, దీనిపై అమలు చేసిన వారిపై కపటపు పాపం కూడా పడవచ్చు, కావున ఇతరులకు కష్టం కలిగించడానికి దూరంగా ఉండాలి.
5) ధార్మిక భావం గల పెళ్లి కొడుకు / పెళ్లి కూతురును ఎంచుకోవాలి. **(బుఖారీ:5090)**

**arabic text**

అనువాదం : దైవప్రవక్త ﷺ ప్రవచించారు, వివాహానికి స్త్రీని ఎంచుకునేటప్పుడు నాలుగు విషయాలను చూస్తారు. ఆమె ధనాన్ని, ఆమె వంశాన్ని, ఆమె అందాన్ని, ఆమె ధర్మావగాహనను (ధార్మిక జ్ఞానాన్ని). మీరు ధార్మిక జ్ఞానం గల స్త్రీను పెళ్ళాడి సాఫల్యం పొందండి. ఇలా చేయనిచో మీ చేతికి మట్టి తగులుతుంది (అంటే చివరిలో మీకు పశ్చాత్తాపం కలుగుతుంది).
6) ధర్మానికి బదులు వేరే ఏదైనా విషయాన్ని ప్రాధాన్యత ఇచ్చినచో నష్టం చేకూరుతుంది. **(తిర్మిజి:1084)**

7) పెళ్ళికి ముందు పెళ్లి కొడుకు పెళ్లి కూతురును చూడవచ్చు. కాని పెళ్లి కొడుకు తరఫు పురుషులు చూడకూడదు.
8) పెళ్ళికొడుకు మహర్ ఇచ్చే స్థితిలో లేనిచో, దాన ధర్మాల ద్వారా అతణ్ణి ఆదుకోవచ్చు. **(బిన్ బాజ్)**
9) భార్య భర్త సంబంధ రక్షణ కోసం ఉంగరం ఇవ్వడం -------------- (అధార్మిక తావీజ్ రకం). ఆ భావం లేనిచో కూడా అది తప్పు అవుతుంది.
10) ఋతువులో (నెలసరిలో) ఉన్న స్త్రీ పెళ్లి సరిఅయినదే. కాని ఆ పరిస్థితిలో సంభోగం చేయకూడదు (ఇలా చేయడం అధార్మికం).

- అక్రమమైన మరియు విరోధమైన వాటి నుండి దూరంగా ఉండడం చాలా అవసరం :

1) దురాచారాలు (తప్పుడు ఆచారాలు)
2) సాచక్
3) వరకట్నం
4) నిశ్చితార్థపు విందు భోజనం మరియు ఇతర దుబారా ఖర్చులు చేయకూడదు.
5) మెహందీ మరియు హల్ది ఆచారాలు (పెల్లికూతురు గోరింటాకు పెట్టుకోవడం

సమంజసమే, కాని అందరూ కలిసి సామూహికంగా దీన్ని పాటించడం సమంజసం కాదు).
6) సలామీ ఆచారం.
7) పెళ్లి కుదిరిన అమ్మాయితో భార్యలా మెలగడం (కలిసి మెలిసి తిరగడం) మరియు తెర (పరదా) పాటించకపోవడం.
8) వడ్డీ పై డబ్బులు తీసుకోవడం.
9) అసత్యం (సాధారణంగా పెళ్ళికూతురు మరియు పెళ్లికొడుకు సామర్ధ్యాలను చెప్పేటప్పుడు).
10) జ్ఞాపకం కోసం తీసుకునే చిత్రాలు (ఫోటోలు) [ఇందులో ముఖాన్ని చాలా అందంగా (లేని అందాన్ని) చూపించడానికి ప్రయత్నిస్తారు].
11) దుబారా ఖర్చులు.
12) షిర్క్ (బహుదైవారాధన) బిదత్ (కొత్తపోకడ) మరియు అధార్మిక కార్యకలాపాలకు ఎల్లప్పుడూ దూరంగా ఉండాలి.
13) ప్రతి ఒక్కరి హక్కును నెరవేర్చాలి, హక్కును హరించకూడదు.
14) సంగీతం, నృత్యం మరియు పోకిరి చేష్టలకు దూరంగా ఉండాలి.
15) ఇరుగు పొరుగు వారికి అనవసరంగా కష్టపెట్ట కూడదు.

16) కపటము, అహంకారము మరియు దుబారా ఖర్చులకు దూరంగా ఉండాలి.

## 8. పెళ్లి సమయంలో (During Nikah)

- **పెళ్లి మూల సిద్ధాంతాలు (ఇవి మూడు ఉన్నాయి)**

1) పెళ్ళికొడుకు, పెళ్ళికూతురు హాజరవ్వాలి, పెళ్లికి అడ్డంకులు అయ్యే ప్రతి విషయం నుండి దూరంగా ఉండాలి (మహ్రమాత్ అంటే ఎవరితో పెళ్లి చేసుకోవచ్చో మరియు ఎవరితో చేసుకోకూడదో తెలిసి ఉండాలి, ఇవి తెలుసుకోవడం అత్యవసరం, ఇదే విధంగా పెళ్ళికి సంబంధించిన అధర్మపు విషయాలకు దూరంగా ఉండాలి).
2) (హుసూలె ఇజాబ్) అంగీకారంతో : పెళ్లి పెద్ద

లేదా ఖాజీ పెళ్లి కూతురు అంగీకారం తర్వాత పెళ్లి కొడుకుతో ఇలా అనాలి, నేను నీ పెళ్లి ఇంత మహర్ (పెళ్ళికొడుకు పెల్లికూతురుకు ఇవ్వాల్సిన రుసుము) తో ఫలానా అమ్మాయితో చేయిస్తున్నాను, నీకు ఇది సమ్మతమా?

3) (హుసూలె ఖుబూల్) అంగీకారంతో :  భర్త లేదా అతని స్థానంలో అతని పెద్దవారు ఎవరైనా ఇలా పలకాలి, నేను ఈ పెళ్లిని అంగీకరించాను (-------------- సాలెహ్ ఫౌజాన్)

- షురూతె నికాహ్ : (ఇవి నాలుగు)

1. తాయీన్ : పెళ్ళికొడుకు పెళ్ళికూతురుల తాయీన్, సంకేతం, పేరు మొదలైన వాటితో.

2. భార్య భర్త అంగీకారం, (కన్య) అంగీకారం ఆమె

మౌనం ద్వారా తెలుసుకోవచ్చు, కన్య కాని వారి అంగీకారం స్పష్టంగా తెలుసుకోవాలి, మౌనంతో సరిపోదు. **(ముస్లిం:1421)**

**నోట్ :** బలవంతంగా పెళ్లి చేయడం సరి అయినది కాదు, ఇది అధర్మం.

3) పెళ్ళికూతురు కొరకు ఆమె పెద్ద అంగీకారం మరియు అనుమతి. **(అబూ దావూద్:2085)**

(ఇది మూల స్తంభం అని కొందరు అంటారు)

4) ఇద్దరు విశ్వసనీయమైన సాక్షులు ఉండాలి. **(సహీహ్ జామె:7557)**

- వాజిబాత్ ఎ నికాహ్ : (వాజిబాత్ ఎ నికాహ్ రెండు)

  1) మహర్ (వరకట్నం – పెళ్ళికొడుకు పెళ్లికూతురుకు ఇచ్చే కట్నం) **(సూరా నిసా:4)** {ఒక కథనం ప్రకారం ఇది షర్త్ లో వస్తుంది}
  2) వలీమా **(సహీహ్ బుఖారీ:5155)**

- వలీ ఎలా ఉండాలి?

  పురుషుడు, బుద్ధిమంతుడు, యవ్వనానికి చేరిన వారు, స్వతంత్రుడు, ముస్లిం, న్యాయశీలుడు, (కపటాచారి (ఫాసిఖ్) కాకూడదు, నిజాయితీపరుడు మరియు శ్రేయోభిలాషి అయి ఉండాలి) మరియు మంచి చెడుల వ్యత్యాసం తెలిసిన వాడై ఉండాలి.

- పెళ్లి గురించి తెలియజేయడం :

  దీని గురించి నిర్ధాయకమైన ఆజ్ఞ ఇవ్వబడింది.

- పెళ్ళిలో (ముబాహాత్) నిషేధించబడనివి :

1) మంచి దుస్తులు ధరించడం.
2) అకారణంగా జుట్టును సరిచేయడం.

3) మన ఆర్థిక స్థోమత ప్రకారం మంచి వలీమా (DINNER) చేయడం, అందులో వ్యర్థ ఖర్చులు ఉండకూడదు.
4) పెళ్లి వేరు, వీడ్కోలు వేరు చేయడం సమంజసమే.
5) వివాదము అయ్యే అవకాశము లేనిచో చిన్న పిల్లలు డఫ్ వాయించవచ్చు, స్త్రీలు బహుదైవారాధనకు (షిర్క్), అసభ్యకరమైన (ఫహష్) లేని పద్యాలు పాడవచ్చు.

- పెళ్లి సమయంలో పాటించాల్సిన కొన్ని సలహాలు మరియు బోధనలు :

1) పెళ్ళికొడుకు మరియు పెళ్లికూతురుకు ఈ వచనాలతో దీవించాలి :

**బారకల్లాహు లక వ బారిక్ ఆలైక వ జమా బైనకుమా ఫీ ఖైర్ (అబూ దావూద్:2130)**

మొదటి బిందువు : మీ హక్కులు మరియు విధులను ఇరువురు నిర్వర్తించే సద్బుద్ధిని

అల్లాహ్ మీకు ప్రసాదించుగాక మరియు చెడుల నుండి మిమ్మల్ని రక్షించుగాక. రెండవ బిందువు : మంచి పరిస్థితుల్లో శుభం చేకూరుగాక, చెడు పరిస్థితుల్లో సురక్షితంగా ఉండుగాక మరియు ఇరువురికీ శుభం లభించుగాక.

2) పెళ్లి సమయంలో బహుమతులు

ఇవ్వడాన్ని తప్పనిసరి అనుకోకూడదు, కాని సంతోషంగా ఇవ్వడంలో ఎలాంటి తప్పు లేదు.

3) పెళ్ళికూతురి ఇంటి వారిపై భారం పడకుండా, పెళ్ళికొడుకు వాళ్ళు పెళ్ళికూతురు ఇంటికి వెళ్ళినప్పుడు తక్కువ సంఖ్యలో వెళ్ళాలి. మేము ఇంత మంది వస్తాము, మా కోసం భోజనం తయారు చేయండి అని అనడం సరికాదు. దీన్ని అరికట్టడానికి సమాజంలోని పెద్దలు ముందుకు రావాలి. వరకట్నం మరియు విందు భోజనం ఇవ్వమని వత్తిడి చేయడం అరాచకం మరియు అధర్మం.

4) మేకప్ (make up) లో ధర్మమైనవి-అధర్మమైనవి తెలుసుకొని ధర్మమైన వాటిని అవలంబించాలి. వజూ మరియు నమాజ్

నుండి ఆపే మేకప్ కు మరియు అశ్లీలతకు దూరంగా ఉండాలి.

5) పరదా (ముసుగు) పాటించకపోవడం మరియు అశ్లీలతకు దూరంగా ఉండాలి.

1)6) వలీమా విందులో పాల్గొన్నవారు విందు ఇచ్చిన వారి కోసం చేయాల్సిన దుఆ :

**అల్లాహుమ్మ, బారిక్ లహుం ఫీ మా రజఖ్ తహుమా, వఘ్ఫిర్ లహుం వర్ హమ్ హుమ్. (సహీహ్ ముస్లిం:2042)**

అనువాదం : 'అల్లాహ్ వీరి సంపాదనలో వృద్ధి ప్రసాదించుగాక మరియు వీరిని మన్నించుగాక మరియు వీరిపై దయ చూపు గాక."

**అల్లాహుమ్మ అత్ ఇమ్ మన్ అతా అమనీ, వ అస్ఖి మన్ అస్ఖానీ. (సహీహ్ ముస్లిం:2055)**

అనువాదం : "ఓ అల్లాహ్ ! నాకు తినిపించిన వారికి తినిపించు మరియు త్రాగించిన వారికి త్రాగించు."

**అఫ్తర్ ఇందకుముస్ సాయిమూన్, వ అకల్ త ఆ ముకుముల్ అబ్రార్, వ సల్లతు**

**అలైకుముల్ మలాఇకహ్. (అబూ దావూద్:3854)**
అనువాదం : "మీ వద్ద ఉపవాసులు ఇఫ్తార్ (ఉపవాసం విరమించడం) చేయుగాక, పుణ్యాత్ములు మీ వద్ద భోజనం చేయుగాక మరియు దైవదూతలు మీ కోసం దుఆ చేయుగాక."
7) స్థోమత ప్రకారం వలీమా (విందు భోజనం) చేయాలి మరియు మహర్ (వధు కట్నం) తక్కువగా ఉంచడం శ్రేయస్కరం. **(సహీహ్ ఉల్ జామె:3300)**
8) నేటి సమాజంలో పెళ్లి లక్షల్లో జరుగుతుంది, కాని వాస్తవానికి చిన్న మొత్తంలో మహర్ (వధు కట్నం) మరియు చిన్నపాటి వలీమా విందుతో పెళ్లిని సులభం చేయవచ్చు.
9) అందరూ సులభంగా సమావేశం అయ్యే చోట పెళ్లి చేయాలి, అది మస్జిద్ అయినా సరే లేకున్నా సరే.
10) రెప్ప వెంట్రుకలను పీకడం అధర్మం, కాని వాటి వల్ల అందవికారంగా కానవస్తే లేదా కష్టం కలిగే అవకాశం ఉంటే, వాటిని పీకడంలో అభ్యంతరం లేదు. **(బిన్ బాజ్)**

11) 40 రోజుల కంటే అధికంగా గోళ్ళను లేదా వెంట్రుకలను పెంచకూడదు. **(ముస్లిం:258)**
12) స్త్రీ గజ్జెలు కట్టడం అధర్మం. **(సూరా నూర్:31)**
13) వెంట్రుకలకు నలుపు రంగు పూయకూడదు. **(ముస్లిం:2102)**
14) అన్ని విషయాల్లో మోసం మరియు వంచనకు  దూరంగా ఉండాలి. **(ముస్లిం:102)**
15) పురుషుడు వెండి ఉంగరం దరించవచ్చు. **(అహ్మద్:6518)**
16) పురుషుడు సుర్మా (కాటుక) పెట్టుకోవచ్చు. **(సిల్సిలా సహీహా:633)**
17) మహర్  మవజ్జల్ (వధు కట్నం తరువాత ఇవ్వడం) ధర్మమే, కాని మహర్ ముఅజ్జల్ (వధు కట్నం వెంటనే ఇవ్వడం) పై ప్రోత్సహించాలి. **(బుఖారీ:5126)**
18) స్త్రీ మహర్ ను క్షమించవచ్చు. **(సూరా నిసా:3)**
19) చట్టపరమైన కార్యాలు / వ్రాతపూర్వక దస్తావేజులు సంపూర్ణంగా పూర్తి చేయాలి, ఇందులో ఎలాంటి సోమరితనం చూపకూడదు, వాటిని భద్రంగా ఉంచాలి. **(సూరా బఖర:282, సూరా మాయిదా:1)**

20) నికాహ్ (పెళ్లి) మరియు వీడ్కోలులో సమయం సమయం తీసుకోవచ్చు.
21) ధర్మం గురించి శ్రద్ధ వహించాలి. అందువల్ల ముస్లిం పిల్లను ముస్లిమేతర పిల్లాడితో పెళ్లి చేయకూడదు, అలాగే ముస్లిం పిల్లాడిని గ్రంథమేతర పిల్లతో వివాహం చేయకూడదు. తత్కారణంగా నమాజ్ పాటించని వారి, ధర్మావగాహన (ఇస్లాం) లేని వారి, ఉత్తమ లక్షణం లేని వారితో కూడా వివాహం చేయకూడదు.
**నోట్ :** ధర్మం పేరుపై జాతివాదం, దేశ వాదం, భాష వాదం మొదలైన వాటిని వాడకూడదు, ఇలా చేయడం అధర్మం (హరాం). **(సూరా హుజురాత్:13)**
22) సంసార జీవితానికి అడ్డు పడే వ్యాధి లేదా ఏదైనా అంటు వ్యాది ఉంటే దాన్ని దాచి పెట్టరాదు.ఇలాంటి పరిస్థితుల్లో "ఖులూ ఖౌలన్ సదీదా" పై అమలు చేయాలి మరియు విద్వాంసుల అభిప్రాయం తెలుసుకోవాలి. **(మజ్మూ ఫతావీ ఇబ్న్ తైమియా:32/61)**
23) మహర్ (వధు కట్నం) షరియత్ (ఇస్లామీ చట్టం) నిర్ణయించలేదు. ఇరువురి మధ్య నిర్ణయించబడ్డది సమంజసమే. కాని తక్కువ

మహర్ నిర్ణయించడం వల్ల వృద్ధి (బర్కత్) అవుతుంది. **(సిల్సిలతుల్ సహీహ్:1842)**

- పెళ్ళిలో ఆలస్యానికి గల కారణాలు :

1) మహర్ (వధు కట్నం) చాలా ఎక్కువ ఉండడం.
2) షరీయత్ (ఇస్లామీయ చట్టం) కు విరుద్ధమైన ఆచారాలు.
3) యువకుల మార్గవిహీనత.
4) యువకుల బాధ్యతా రహిత ప్రవర్తన.
5) వరకట్నపు భారం.
6) అనవసరపు ఆచారాల ప్రభావం.
7) పెళ్లిని అకారణంగా ఆలస్యం చేయడం, ఉదాహరణకు : వయసు ఏమైందని? / హజ్ తర్వాత / ఫలా వారి పెళ్లి తర్వాత / మంచి ఉద్యోగం / ఉన్నత చదువు / ఉన్నత స్థానం మొదలైనవి.
8) యువకునికి యువతి లేదా యువతికి యువకుడు తగినట్టు దొరకడం లేదనే భావన కూడా ఒక కారణం.
9) యువకులకు ఇష్టం లేని చోట పెళ్లి చేసుకోమని వత్తిడి చేయడం, దీని వల్ల వారికి పెళ్లి పై విరక్తి కలగవచ్చు.

10) షరతులు మరియు డిమాండులు ఎక్కువగా ఉండడం.
11) చాలా ఎక్కువగా పరిశీలించడం, లోతుగా పరీక్షించడం.
12) అకారణంగా అనుమానించడం.
13) ఎక్కువ సందేహాలు.
14) మార్గభ్రష్టులైన జాతుల అనుకరణ.
15) భ్రమ భ్రాంతులు.
16) అకారణమైన భయాలు.
17) సోమరితనం మరియు ఉపాధి కోసం సరిగ్గా కష్టపడకపోవడం.
18) నిరుద్యోగం మరియు అలసత్వం ప్రభావం.
19) ఖరీదైన విందులు, వివాహాలు.
20) వేడుకోలు మరియు ఆరాధనలను చేయకపోవడం వల్ల జీవితంలో అడ్డంకులు వస్తాయి.
21) అధిక పాపాల వల్ల నిజాయితీ (హలాల్) లో మనశ్శాంతి లభించదు.
22) అధర్మమైన (హరాం) వాటి వల్ల ధర్మమైన (హలాల్) వాటిలో ఆనందం లభించదు.
23) ధర్మమైన (హలాల్) దారులను వదలి అనైతిక మరియు ధార్మిక చట్టానికి (షరీయత్) విరుద్ధమైన దారిలో నడవడం.

24) చెడు సహవాసాలు మరియు చెడు అలవాట్ల ప్రభావం.
25) అల్లాహ్ హక్కులను మరియు దాసుల హక్కులను విస్మరించడం.
26) సగ విశ్వాసం (ఈమాన్)
27) సమాజంలో అశ్లీలత పెరగడం.
28) చెడును ఫాషనగా భావించడం, మంచిని అనాగరికతగా భావించడం.
29) మంచి చెడుల వ్యత్యాసం తెలియకపోవడం.
30) తౌహీద్, రిసాలత్ మరియు ఆఖిరత్ జ్ఞానం లేకపోవడం.

- ఖుత్బా ఎ నికాహ్ మరియు దాని బోధనలు :

1) ఖుత్బా ఎ నికాహ్ కేవలం పెళ్లి కొడుకు మరియు పెళ్లి కూతురు కోసం కాదు, విందుకు హాజరైన అందరికి ఉద్దేశించినది, కావున దీనికి చాలా ప్రాముఖ్యత ఇవ్వాలి.
2) ఖుత్బా ఎ నికాహ్ పూర్తి జీవితానికి

సంబంధించిన సందేశం, ఇది రెండు కుటుంబాలకు అల్లాహ్ మరియు దైవప్రవక్త ﷺ తరఫున ఇవ్వబడ్డ ముఖ్యమైన సందేశం.

- ఖుత్బా ఎ నికాహ్ లో పఠించబడే ఆయత్ లు (వచనాలు) మరియు వాటికి సంబంధించిన ముఖ్య విషయాలు :

“ఇన్నల్ హమ్ద లిల్లాహి నహమదుహూ వ నస్తయీనుహూ వ నఊజు బిల్లాహి మిన్ షురూరి అన్ఫుసినా వ మిన్ సయ్యిఆతి ఆమాలినా మై యహదిల్లాహు ఫలా ముజిల్ల్ లహు వ మై యుజ్లిల్ ఫలా హాదియ లహు అష్ హదు అల్లాహ్ ఇలాహ ఇల్లల్లాహు వహ్దహు లా షరీక లహు వ అష్ హదు అన్న మొహమ్మదన్ అబ్దుహు వ రసూలుహు.”

అఊజు బిల్లాహి మినష్షైతాన్ నిర్రజీం, బిస్మిల్లాహ్ హిర్రహ్మానిర్రహీం

{యా అయ్యుహల్లజీన ఆమనత్తఖుల్లాహ హఖ్ఖ తుఖాతిహి వలా తమూతున్న ఇల్లా వ అంతుం ముస్లిమూన్}

{యా అయ్యుహన్నాసుత్తఖు రబ్బకుముల్లజీ ఖలఖకుం మిన్నఫ్సివ్ వాహిదహ్, వ ఖలఖ మిన్హా వ బస్స మిన్హుమ రిజాలన్ కసీరవ్ వ నిసా అ వత్తకుల్లహల్లజీ తసాలూన బిహి వల్ అర్హాం ఇన్నల్లాహ కాన అలైకుం రఖీబ}

{యా అయ్యుహల్లజీన ఆమనత్తఖుల్లాహ వఖూలూ ఖౌలన్ సదీదా, యుస్లిహ్ లకుం ఆమాలుకుం వ యఘ్ఫిర్ లకుం జునూబకుం వ మై యుతి ఇల్లాహ్ వ రసూలహు ఫఖద్ ఫాజ్ ఫౌజన్ అజీమా} అమ్మా బాద్ :

ఫ ఇన్న ఖైరల్ హదీసి కితాబుల్లాహ్, వ ఖైరల్ హదియ హుదాయ ముహమ్మదిన్ సల్లల్లాహు అలైహివ సల్లం, వ షర్రల్ ఉమూరి ముహ్దసాతుహా, వ కుల్ల ముహ్దసతిన్ బిదా, వ కుల్ల బిదాతిన్ జలాల, వ కుల్ల జలాలతిన్ ఫిన్నార్.

- ఆయత్ అనువాదం :

**{యా అయ్యుహల్లజీన ఆమనత్తఖుల్లాహ హఖ్ఖ తుఖాతిహి వలా తమూతున్న ఇల్లా వ అంతుం ముస్లిమూన్} (సూరా ఆలె ఇమ్రాన్: 102)**

విశ్వాసులారా ! అల్లాహ్ కు భయపడాల్సిన విధంగా భయపడండి మరియు మరణిస్తే ముస్లింగా మమరణించండి.

**{యా అయ్యుహన్నాసుత్తఖు రబ్బకుముల్లజీ ఖలఖకుం మిన్నఫ్సివ్ వాహిదహ్, వ ఖలఖ మిన్హా వ బస్స మిన్హుమ రిజాలన్ కసీరవ్ వ నిసా అ వత్తకుల్లహల్లజీ తసాలూన బిహి వల్ అర్హాం ఇన్నల్లాహ కాన అలైకుం రఖీబ} (సూరా నిసా:1)**

ఓ ప్రజలారా ! అల్లాహ్ కు భయపడండి, మిమ్మల్ని ఒక జీవం నుండి పుట్టించాడు మరియు దాని నుండే మీ భార్యను పుట్టించాడు, వారి నుండి చాల మంది స్త్రీ పురుషులను పుట్టించాడు, మీరు ఒకరినొకరు అడుగుకునే ఆ అల్లాహ్ కు భయపడండి మరియు సంబంధాలను తెంచడానికి దూరంగా ఉండండి, నిస్సందేహంగా అల్లాహ్ మిమ్మల్ని చూస్తున్నాడు.

**{యా అయ్యుహల్లజీన ఆమనత్తఖుల్లాహ వఖూలూ ఖౌలన్ సదీదా, యుస్లిహ్ లకుం ఆమాలుకుం వ యఘ్ఫిర్ లకుం జునూబకుం వ మై యుతి ఇల్లాహ్ వ రసూలహు ఫఖద్ ఫాజ్ ఫౌజన్ అజీమా} (సూరా అహ్జాబ్:70-71)**

ఓ విశ్వాసులారా ! అల్లాహ్ కు భయపడండి మరియు సూటిగా (సత్యం) పలకండి, దీని వల్ల అల్లాహ్ మీ కార్యాలను సరిచేస్తాడు మరియు మీ పాపాలను మన్నిస్తాడు మరియు అల్లాహ్ మరియు దైవప్రవక్త ను అనుసరించిన వారు పెద్ధ సాఫల్యాన్ని పొందారు.

3) ఖుత్బా ఎ నికాహ్ లోని మూడు ఆయతులలో నాలుగు చోట్ల తఖ్వా (దైవభీతి) గురించి గట్టి తాకీదు చేయబడింది. ఇలాంటి సమయంలో కూడా తఖ్వా గురించి తాకీదు చేయబడింది ఎందుకంటే, ఆనంద సమయంలో కూడా మనిషి మనసు, మేధస్సు, శరీరం మరియు ప్రాణం అల్లాహ్ మరియు దైవప్రవక్త ఆదేశాలకు అనుగుణంగా ఉండాలి. చెడు మరియు పైశాచిక కార్యాలను మానవునిపై ప్రభావం చూపకూడదు. రాబోయే జీవితంలో పురుషునికి స్త్రీ హక్కుల విషయంలో మరియు స్త్రీ కి పురుషుని

హక్కుల విషయంలో అల్లాహ్ కు భయపడుతూ ఉండాలి.

4) ఈమాన్ (విశ్వాసం) మరియు తఖ్వా (దైవభీతి) కు పెళ్ళితో లోతైన సంబంధం ఉంది. (---------)

5) తౌహీద్, రిసాలత్ మరియు ఆఖిరత్ పునాదులపై మానవునికి శిక్షణ కలగజేయడమే తఖ్వా ఉద్దేశం.

6) "వలా తమూతున్న ఇల్లా వ అంతుం ముస్లిమూన్" ఒకవేళ మరణం వస్తే అల్లాహ్ ను సంతోశపరిచే స్థితిలో రావాలి, అల్లాహ్ ను కష్ట పెట్టె పరిస్థితిలో రాకూడదు, ఇస్లాం మరియు విధేయత స్థితిలో రావాలి.

7) సూరా నిసా మొదటి ఆయత్ లో "రబ్" లక్షణాన్ని గుర్తు చేయబడింది. యువకులు ఎవరైతే సమస్యల కారణంగా పెళ్లి చేసుకోరో, అల్లాహ్ అందరినీ తినిపించేవాడు, త్రాపించేవాడు అని వారికి గుర్తు చేయబడింది.

8) జీవిత సమస్యల్లో, కష్టాల్లో అల్లాహ్ సహాయాన్ని కోరాలి అని బోధించబడింది, ఎందుకంటే ఆ రబ్ (అల్లాహ్) యే మిమ్మల్ని పోషించేవాడు.
**(రబ్బకుముల్లజీ....)**

9) **"మిన్ నఫ్సివ్ వాహిదహ్"** మీ రంగు, జాతి లేదా భాషపై అహంకారం చూపకూడదు, అందరి

తల్లిదండ్రులు ఒక్కరే. గర్వము మరియు జాత్యహంకారము నేడు అన్ని యుద్ధాలకు మరియు ఉగ్రవాదానికి ముఖ్య కారణం, ఈ విషపూరిత చెట్టును వేళ్ళతో తృంచివేయబడింది.

10) సంబంధాలు అల్లాహ్ అనుగ్రహం, వాటిని కాపాడండి. **(వత్తఖుల్లాహల్లజీ తసా అలూన బిహి వల్ అర్హాం)**

11) అల్లాహ్ పేరుతో జోడించిన సంబంధాల హక్కులను నెరవేర్చండి, వాటిని త్రెంచకండి, వీటి గురించి ప్రళయ దినాన ప్రశ్నించబడుతుంది.

12) అల్లాహ్ మన విషయాలన్నిటినీ చూస్తున్నాడు, అల్లాహ్ కు కృతజ్ఞత చూపాలి. **(ఇన్నల్లాహ కాన అలైకుం రఖీబా)**

13) "**ఇన్నల్లాహ కాన అలైకుం రఖీబా**" నాది నడవాలి అని భర్త అంటాడు, నాదే నడవాలి అని భార్య అంటుంది, కానే కాదు కేవలం అల్లాహ్ మరియు దైవప్రవక్త చెప్పిందే నడవాలి.

అల్లాహ్ మనల్ని చూస్తున్నాడు అనే భావన వల్ల మానవుడు అత్యాచారానికి దూరంగా ఉంటాడు, అత్తా కోడళ్ళు ఒకరినొకరు హింసించుకోరు.

14) **"ఖూలూ ఖౌలన్ సదీదా"** పెళ్లిల్లో అనేక రకాల అసత్యాలు చెప్పబడతాయి, సత్యాలు

దాచిపెట్టబడతాయి – ముఖం, రంగు, ఇల్లు, వేతనం మొదలైన వాటి గురించి. కాని ఏదైనా దోషం, లోపం ఉంటే తెలియజేయాలి, దీని వల్ల పెళ్లి తరువాత విడాకుల సమస్య తలెత్తదు. “**యుస్లిహ్ లకుం ఆమాలుకుం**” సత్యం పలకడం వల్ల చెడు కాదు మంచే జరుగుతుంది.

- **పెళ్లి సులభంగా మరియు కొద్దిపాటి సమయంలో చేసుకోవచ్చు :**
    - ఖాజీ (పెళ్లి చేసే వ్యక్తీ) చట్ట ప్రక్రియలు (paper work) ముందే పూర్తి చేసుకుంటే పెళ్లి (నికాహ్) కేవలం అర్ధ గంటలో పూర్తవుతుంది.
    - పెళ్లి పెద్ద (వలీ) అంగీకారం, ఇద్దరు సాక్షుల సమక్షంలో, పెళ్లి కొడుకు పెళ్లి కూతురుల అంగీకారం – ఇవన్నీ కేవలం అర్ధ గంటలో పూర్తి చేయవచ్చు. దీని అర్ధం ఏమిటంటే : “కేవలం అర్ధ గంటలో పెళ్లి సంపన్నం చేయవచ్చు” ఇన్ షా అల్లాహ్.

- పెళ్లి (నికాహ్) సమయంలో చేయబడే షరతుల, వాగ్దానాల చట్టబద్ధత మరియు చట్టవిరుద్ధతమైన రకాలు :
  నోట్ : కొన్ని షరతులు మరియు వాగ్దానాలు చట్టబద్ధమైనవి, వాటిని పూర్తిచేయడం తప్పనిసరి. కొన్ని షరతులు, వాగ్దానాలు భ్రష్టమైనవి, కాని పెళ్లిని త్రెంచవు, కేవలం షరతును వ్యర్థం చేస్తాయి, కొన్ని షరతులు, వాగ్దానాలు భ్రష్టమైనవి మరియు పెళ్లిని చెల్లనివ్వవు (వ్యర్థం చేస్తాయి).

  1. చట్టబద్ధ షరతులు, వాగ్దానాలు : (పురుషుడు ఒప్పుకుంటే) :

  1) ఊరి నుండి తీసుకోకపోవడం.
  2) విద్యను పూర్తి చేసే అవకాశం.

  3) స్థిరమైన ఇల్లు.
  4) చట్టబద్ధమైన పనులు లేదా వ్యాపారం చేసే అనుమతి.
  5) భర్త అవసరం.
  6) భర్త భార్యను తన వంతు కోసం మరియు ఇచ్చే ఖర్చులో తగ్గింపు కోసం కోరడంలో తప్పులేదు. కాని గర్భం దాల్చకూడదని షరతు

పెట్టరాదు. ఈ హక్కులు పూరి అయినచో మన్నించబడవచ్చు. లేదా హక్కు ఉల్లంఘించినందుకు పరిహారం కోరవచ్చు.

2. చట్ట విరుద్ధ షరతులు, వాగ్దానాలు :

- మొదటి భార్యతో విడాకులు కోరడం (పెళ్లి సరి అయినదే, కాని మొదటి పెళ్ళాన్ని విడాకులు ఇవ్వడం తప్పనిసరి కాదు, కారణం ఈ షరతు అంగీకార యోగ్యం కాదు. **(బిన్ బాజ్)**

3. చట్టబద్ధమైన షరతులు, వాగ్దానాలు భ్రష్టకరమైనవి మరియు పెళ్లిని భంగపరుస్తాయి:

1) నికాహ్ షఘుఫ్ (షరతు పెట్టి చేసుకునే పెళ్లి చెల్లని రకం)

(మహర్ చెల్లించినా చెల్లించకపోయినా కేవలం షరతు వల్ల చెల్లదు. షరతు ఏమిటంటే పర్యవసానంగా తన కూతురు లేదా చెల్లి లేదా తన పాలనలో ఉన్న అమ్మాయిని ఇస్తాను). **(ఇబ్నె బాజ్)**

2) ఇతరునికి ధర్మ బద్ధం చేయడానికి పెళ్లి

చేసుకోవడం.
3) నికాహ్ మతా.

- మాన్యంకాని మరియు విరుద్ధమైన వాటి నుండి సురక్షితంగా ఉండడం అత్యవసరం :

1) అకారణంగా చట్టబద్ధమైన పెళ్లి చేసుకోకుండా సన్యాసత్వం అవలంబించడం తప్పు.
2) అతి ఎక్కువ మహర్ ఇచ్చి సమాజాన్ని

కష్టంలో వేయడం.
3) పెళ్లి విందులో కేవలం ధనవంతులను పిలిచి, పేదవారిని విస్మరించడం.
4) సమయాన్ని వృధా చేయడం, సమయాన్ని పాటించకపోవడం.
5) అకారణంగా జ్ఞాపకం కోసం ఫోటోలు తీయడం.
6)  నృత్యం.
7) పాటలు.
8) సంగీతం.
9) దారిలో ఇతరులకు ఆటంకం కలిగించడం.
10) పెళ్లి కొడుకు బంగారం ధరించడం.
11) మద్యపానం.

12) స్త్రీ పురుషులు ఒకరినొకరు అనుకరించడం.
13) ఇఖ్తెలాల్.
14) వృధా ఖర్చులు.
15) సహరా ధరించడం.
16) అనైతికంగా ధనం తినడం మరియు వరకట్నం.
17) పెళ్లి కొడుకు వారితో బ్యాండు మేళం.
18) ఖుత్బా కు ముందు -------------- చేయడం.
19) పెళ్ళికి వచ్చిన అతిథులకు చవారే పంపిణీ చేయడం తప్పనిసరి అనుకోవడం.
20) పెళ్లి కొడుకు బూట్లను దాచిపెట్టే ఆచారం.
21) కాలుతో పాల గ్లాసును పడగొట్టి ఇంట్లోకి ప్రవేశించే ఆచారం.
22) ఖుర్ఆన్ తలపై పెట్టి ఇంట్లో ప్రవేశించే ఆచారం.
23) ముఖం చూపించే ఆచారం, గృహ ప్రవేశ ఆచారం, ( ఛిల్లా) బిడ్డ పుట్టాక 40 దినాల ఆచారం.
24) మహ్రం తో పెళ్లి చేసుకోకూడదు.
25) విడాకుల ఉద్దేశంతో పెళ్లి చేసుకోకూడదు.
26) అపరిచిత స్త్రీతో చేయి కలపడం.
27) భార్యను వెతకడానికి స్త్రీలలో వెళ్ళడం.
28) బిగుసుగా ఉన్న వస్త్రాలు ధరించడం.

29) పురుషులు తమ వస్త్రాలను కాళ్ళ మడిమ క్రింద వ్రేలాడేలా ధరించడం.
30) గడ్డం గీయించడం.
31) స్త్రీలు సువాసన పూసుకోవడం.
32) స్త్రీలు పరదా పాటించకపోవడం.
33) స్త్రీలు పల్చని లేదా బిగుసుగా ఉన్న వస్త్రాలు ధరించడం.
34) కనుబొమలు పీకడం (వైద్య నిమిత్తం, దోషాన్ని దాయడానికి ముఖం లేదా కనుబొమల వెంట్రుకలను పీకడంలో అభ్యంతరం లేదు, కాని అందం కోసం చేయకూడదు).
35) వెంట్రుకలలో విగ్ వాడడం.
36) టాటూ చేయించడం.
37) పెళ్లి బంధాన్ని సురక్షితంగా ఉంచడం కోసం చేసే ఆచారాలు / ప్రత్యేకమైన ఉంగరం / రాళ్ళు / ఉంగరం / మాలా / నల్ల పూసల మాల / తావీజులు.

## C. పెళ్లి తరువాత (After Nikah)

- పెళ్లి రాత్రి ఆచారాలు :

1)భార్యకు ఏదైనా బహుమతి ఇవ్వడం. **(అర్వా ఉల్ ఘలీల్:1601)**

2) భార్య మనసును సంతోషపెట్టడానికి ఏదైనా తినే పదార్థం ఇవ్వడం, ప్రత్యేకంగా పాలు. **(అహ్మద్:27591)**

3) భార్య తలపై చేయి పెట్టి సమృద్ధి కోసం దుఆ చేయడం :

**అల్లాహుమ్మ ఇన్ని అస్ అలుక ఖైరహా వ ఖైర్ మా జబల్తహా అలైహి వ అఊజు బిక మిన్ షర్రిహా వ మిన్ షర్రి మా జబల్తహా అలైహి (అబూ దావూద్:2160)**

అనువాదం : "ఓ అల్లాహ్ ! నేను ఈవిడ ద్వారా మంచిని, ఉత్తమ స్వభావాన్ని కోరుతున్నాను, ఓ అల్లాహ్ ! ఈవిడ చెడు మరియు చెడు స్వభావం నుండి నీ రక్షణ కోరుతున్నాను."

4) ఇద్దరూ కలిసి రెండు రకాతుల నమాజ్ చేయాలి (స్త్రీ వెనుక ఉండాలి మరియు పురుషుడు ముందు ఉండాలి). **(ముసన్నిఫ్ ఇబ్నె అబి షైబా:17156)**

5) సంభోగం చేసేటప్పుడు దుఆ చేయాలి :

**బిస్మిల్లాహి, అల్లాహుమ్మ జన్నిబ్ నష్ షైతాన్, వ జన్నిబ్ నష్ షైతాన్ మా రజఖ్తనా (బుఖారీ:141)**

అనువాదం : "అల్లాహ్ పేరుతో ప్రారంభిస్తాను, ఓ అల్లాహ్ ! మమ్మల్ని షైతాన్ నుండి కాపాడు మరియు మాకు ప్రసాదించే (ఈ సంభోగం ద్వారా) మంచి నుండి షైతాన్ ను దూరంగా ఉంచు."

- ఈ దుఆ చదివాక (సంభోగం చేస్తే) భార్యభర్తలకు లభించే బిడ్డకు షైతాన్ హాని కలిగించలేడు.

6) మరోసారి సంభోగం చేసే ముందు వజూ చేయాలి.
7) సంభోగం తరువాత ఘుస్ల్ (స్నానం) లేదా వజూ చేసి పడుకోవాలి. **(ఆదాబ్ ఉల్ జిఫాఫ్ ఉల్ అల్బాని)**

- సంభోగం తరువాత చేసే ఘుస్ల్ (స్నానం) పద్ధతి:

    - చేతులు కడుక్కొని మర్మాంగాలను మరియు మణి తగిలిన చోట కడుక్కోవాలి.
    - తరువాత పూర్తిగా వజూ చేయాలి.
    - అంతిమంగా కాళ్ళు కడగాలి లేదా స్నానం పూర్తి అయ్యాక, రెండూ సమంజసమే.

- ఆ తరువాత మూడు సార్లు తలపై నీళ్ళు వేసి తల వెంట్రుకలు పూర్తిగా వేళ్ళ వరకు తడిసేలా చేయాలి.
- సంభోగం తరువాత చేసే స్నానంలో స్త్రీలు తమ వెంట్రుకలను విప్పాల్సిన అవసరం లేదు. కాని నెలసరి స్నానంలో వెంట్రుకలు తప్పనిసరిగా విప్పాలి.
- ఆ తరువాత ముందు శరీరపు కుడి వైపు, తరువాత ఎడమ వైపు నీళ్ళు పోసుకోవాలి.

• వలీమా విందు :

1) వలీమా చేయడం (వాజిబ్) తప్పనిసరి.
**(బుఖారీ:5167, షేఖ్ బిన్ బాజ్)**
2) వలీమా ఆహ్వానాన్ని మన్నించడం తప్పనిసరి, షరీయత్ (ఇస్లామీయ చట్టం) ప్రకారం ఏదైనా అడ్డంకి ఉంటే తప్ప.
**(బుఖారీ:5173)**
3) కారణం లేకుండా వలీమా విందును తిరస్కరించడం అవిధేయత అవుతుంది.
**(బుఖారీ:5177)**
4) వలీమా విందులో పేదవారికి మరియు అగత్యపరులకు ఆహ్వానించాలి.
**(ముస్లిం:1432)**

5) నికాహ్ (పెళ్లి) వెంటనే సంభోగం కు ముందు లేదా సంభోగం తరువాత వలీమా చేయవచ్చు. (షేఖ్ సాలెహ్ ఫౌజాన్), కాని సంభోగం తర్వాత వలీమా చేస్తే అభ్యంతరానికి అవకాశం ఉండదు, ఇది అంగీకార యోగ్యం కూడా (సఫీ ఉర్ రహ్మాన్ ముబారక్ పురి, షరహ్ బులూఘుల్ మరాం).
6) ఎలాంటి పరిస్థితుల్లో వలీమా విందు తిరస్కరించవచ్చు :

- వలీమా విందులో నిషేధితమైనవి, అనగా పాటలు, నృత్యాలు మొదలైనవి ఉంటే.

- భర్త హక్కులు :

1) సంసారపు హక్కు నెరవేర్చడం. **(తిర్మిజి:1160)**
2) ఇంటిని పోషించే హక్కు నెరవేర్చడం. **(సూరా నిసా:34, తిర్మిజి:1159)**
3) భర్తకు విధేయత (ఇస్లామీయ చట్ట ప్రకారం). **(ఇబ్నె మాజహ్:4163)**
4) భర్తకు సహాయకురాలిగా మెలగాలి (ఇస్లామీయ చట్ట ప్రకారం). **(తిర్మిజి:1163)**

5) దుఃఖం, కష్టం మరియు చెడు పరిస్థితుల్లో ఒకరినొకరు ఓదార్చుకోవాలి. **(బుఖారీ:2297)**
6) భర్త లేని సమయంలో తన శీలాన్ని, అతని సంపదను పరిరక్షించాలి. **(హాకిం:2682)**
7) షరీయత్ (ఇస్లామీయ చట్టం) కు విరుద్ధం కానిచో, భర్త సంపదను అతని అనుమతి లేకుండా ఖర్చు చేయకూడదు. **(తిర్మిజి:670)**
8) భార్య తన సంపదను ఖర్చు చేసేటప్పుడు, భర్తను సంప్రదిస్తే వారి సంబంధానికి మంచిది. **(అబూ దావూద్:3547)**
9) భర్త ఇష్టపడని వారిని ఇంటిలోనికి రానివ్వకూడదు. **(బుఖారీ:5195)**
10) భర్త కృతఘ్నత కు దూరంగా ఉండాలి. **(బుఖారీ:304)**
11) భర్త అనుమతి లేకుండా నఫిల్ (ఐచ్చిక) ఉపవాసం పాటించకూడదు. **(బుఖారీ:5195)**
12) ఇంటి నుండి బయటకు వెళ్తే భర్త అనుమతి తీసుకోవాలి. **(సూరా అహ్జాబ్:33)**
13) ఇల్లు మారాల్సి వస్తే భర్తకు సహాయపడాలి. **(సూరా తలాఖ్:6)**
14) భర్త ఒకే సమయంలో ఒకరి కంటే ఎక్కువ, అనగా నాలుగు భార్యలను ఉంచుకోవచ్చు. **(సూరా నిసా:3)**

15) విడాకుల హక్కు (అత్యాచారానికి పరిష్కారంగా ఇస్లామీయ పద్ధతి). **(సూరా తలాఖ్:1)**

అకారణంగా విడాకులు తీసుకుంటే ప్రళయ దినాన ప్రశ్నించబడతారు.

16) హక్కు మరియు సుఖము. **(సూరా నిసా:12)**

- భార్య హక్కులు :

1) సాంసారిక జీవితం. **(బుఖారీ:1975)**
2) నెలసరి రోజుల్లో సంభోగం చేయకూడదు. **(సూరా బఖరహ్:222)**
3) రమజాన్ రోజుల్లో ఉపవాస వేళల్లో సంభోగం చేయకూడదు. **(బుఖారీ:1937)**
4) వెనుక భాగం నుండి సంభోగం చేయరాదు. **(అబూ దావూద్:1894)**
5) మహర్ ఇవ్వడం. **(సూరా నిసా:4)**
6) ఇల్లు సిద్ధం చేయడం. **(సూరా నిసా:6)**
7) భోజన సామగ్రి సమకూర్చడం. **(సూరా తలాఖ్:7)**
8) దుస్తులు సమకూర్చడం. **(అబూ దావూద్:2142)**
9) ఉత్తమ వ్యవహారం. **(సూరా నిసా:19)**

10) భార్యకు తోడుగా ఉండాలి.
11) దుఃఖం, కష్టం మరియు చెడు పరిస్థితుల్లో ఒకరినొకరు ఓదార్చుకోవాలి. **(బుఖారీ:2279)**
12) భార్య మానాన్ని, శీలాన్ని కాపాడాలి. **(సహీహ్ ఉల్ జామె:3314)**
13) అవసరానికి అనుగుణంగా భార్యను చదవడానికి అనుమతించాలి. **(సూరా తహ్రీం:6)**
14) ఒకరి కంటే ఎక్కువ భార్యలు ఉంటే వారి మధ్య న్యాయం చేయాలి. **(సూరా నిసా:3)**
15) అసంతృప్తి కారణంగా భార్యను ఇంటి నుండి వెళ్ళగొట్టకూడదు. **(ఇబ్నె మాజహ్:1850)**
16) ఖులా హక్కు (అత్యాచారం నుండి విముక్తి పొందే ఇస్లామీయ పద్ధతి). **(బుఖారీ:5273)** అవసరం ఉంటే భార్యకు ఖులా (భర్త నుండి విడాకులు) పొందే హక్కు ఉంది. అకారణంగా ఖులా తీసుకుంటే కపటాచారం అవుతుంది.
17) ఆస్తిలో హక్కు. **(సూరా నిసా:12)**
18) విడాకులు అయినచో గౌరవంగా సాగానంపాలి, అవమానపరచకూడదు. **(సూరా బఖరహ్:231)**

- భార్య భర్తలకు కొన్ని సూచనలు :

1) భార్యతో ఉత్తమంగా వ్యవహారించాలి.
2) ఆమెను గౌరవించాలి.
3) ఆమె సంబంధీకులతో ఉత్తమంగా వ్యవహరించాలి.
4) ఆమెకు విశ్రాంతి ఇవ్వాలి.
5) భార్య తన భర్తకు సేవ చేయాలి మరియు అతని హక్కుల్లో ఎలాంటి నిర్లక్ష్యం చేయకూడదు.
6) అకారణమైన అభిమానం మరియు సందేహంలో పడకూడదు.
7) తన గౌరవం తన భర్తతో ఉంది అని తెలుసుకోవాలి.
8) కోపంలో మౌనంగా ఉండాలి.
9) శుభ్రంగా ఉండడం, అందం చూపించడం, సువాసన పూసుకోవడం మొదలైనవి తన భర్త కోసం చేయాలి.
10) ఇంట్లో సువాసన వాడవచ్చు.
11) శుభ్రంగా ఉండడం చాలా ప్రాముఖ్యత గలది. దీనిని హదీసు గ్రంథాల్లో 'సునన్ ఫిత్రత్' అనే శీర్షికలో ప్రస్తావించారు : ఖత్నా (సున్తీ), నాభి క్రింది వెంట్రుకలు తీయడం, మీసాలు కత్తిరించడం, గోళ్ళు తీయడం మరియు చంకలోని వెంట్రుకలు తీయడం.

- పెళ్లి తరువాత పనికొచ్చే కొన్ని సూచనలు మరియు బోధనలు :

1) భార్యాభర్తల్లో సంధి చేయడానికి అసత్యం పలికే అనుమతి ఉంది. **(ముస్లిం:1605)**
2) భార్యపై, సంతానంపై ఖర్చు చేయడం ఉత్తమ దానం. **(ముస్లిం:995)**
3) భార్య తన భర్త ఇంటివారితో మరియు భర్త తన భార్య ఇంటివారితో ఉత్తమంగా వ్యవహరించాలి. దీని కారణంగా వయసులో, సంపాదనలో వృద్ధి కలుగుతుంది మరియు అల్లాహ్ దయకు పాత్రులు అవుతాము. **(బుఖారీ:2067)**
4) భర్త భార్య హాని నుండి ఎలా రక్షించుకుంటాడో (ఇస్లామీయ హద్దుల్లో ఉంటూ), భార్య కూడా భర్త హాని నుండి తనను రక్షించుకోవడానికి ఇస్లాం సరి అయిన దారి చూపుతుంది, అది ఏమంటే భార్య తన ఫిర్యాదును పెద్దల ముందు పెట్ట వచ్చు.
5) దైవప్రవక్త ﷺ తన జీవితంలో ఎన్నడూ ఏ భార్యనూ కొట్టలేదు. (-----------) ఆయన ﷺ ఎన్నడూ ఒక తిట్టు తిట్టలేదు.
6) బహుమతులు వాపసు తీసుకోకూడదు.

7) మూడు పరిస్థితుల్లో గర్భం తీసివేసే అనుమతి ఉంది ఇమాం అల్బానీ రహిమహుల్లాహ్ అన్నారు :

A) స్త్రీకి గర్భం వల్ల పెద్ద హాని కలిగే అవకాశం ఉంటే,

B) మరణించే అవకాశం ఉంటే,
నోట్: ఇద్దరు నిజాయితీపరులైన వైద్యులు సమర్థిస్తే అంగీకరించబడుతుంది,

C) ఇస్తేమ్తా (ఆనందించే) హక్కు : భార్యభర్తలిద్దరూ అంగీకారంతో ఈ హక్కును వినియోగించవచ్చు. **(ఆదాబె అల్ జిఫాఫ్)**

8) న్యాయమైన మరియు ధర్మమైన (హలాల్) వాగ్దానాలు పూర్తి చేయడం తప్పనిసరి.

9) భార్య భర్త తల్లిదండ్రులను మరియు భర్త భార్య తల్లిదండ్రులను గౌరవించాలి, వారితో ఉత్తమ వ్యవహారం చేయాలి.

10) తల్లిదండ్రులు కూడా భార్యాభర్తల బంధాన్ని competition (పోటీ) లా కాకుండా compliment (ప్రశంస) లా తీసుకోవాలి.

11) అత్తాకోడళ్ళ మరియు వదినల (భార్య మరియు భర్త సోదరి) మధ్య సంబంధాన్ని పరలోకంలో అనుకూలంగా, శ్రేయస్కరంగా

మార్చుకోవాలి. కాని ఈ బంధాన్ని ప్రాపంచిక దురాశాలతో, ఆరోపణలతో, గొడవలతో చెడగొట్టకోకూడదు.

12) అధిక పైకంతో చేయించే వివాహ పత్రికలు కూడా దుబారా ఖర్చు క్రిందికి వస్తాయి.

13) పెళ్లి తరువాత వినోదం కోసం బయటకు వెళ్ళే పర్యటనల ధర్మమైన మరియు అధర్మమైన హద్దులు : భార్యాభర్తలు పెళ్లి తరువాత వినోదం కోసం కలిసి బయటకు వెళ్తారు, అవి ఇస్లామీయ చట్టానికి అనుగుణంగా ఉంటే ధర్మమైనవి. కానిచో (పాశ్చాత్య దేశాల ప్రభావం ఉంటే) అవి అధర్మమైనవి.

- సాఫల్యమైన పెళ్లి సుగుణాలు మరియు సూత్రాలు :

1) అలల్ తాజం – హక్కులు మరియు విధుల విషయంలో భార్యాభర్తలిద్దరికీ అవగాహన ఉండాలి.
2) అలల్ హోతం – ఒకరినొకరు గౌరవించుకోవాలి.

3) తౌహీద్ (ఏకదైవారాధన), రిసాలత్ (దైవదౌత్యం), ఆఖిరత్ (పరలోకం)

- ✓ కేవలం అల్లాహ్ నే ఆరాధించాలి మరియు దైవప్రవక్త ﷺ అనుకరణ.
- ✓ ఇంట్లో కేవలం అల్లాహ్ మరియు దైవప్రవక్త ﷺ ల మాటే చెల్లుతుంది - భర్తదీ కాదు, భార్యదీ కాదు. తౌహీద్ హక్కుల్లో ఒకటి "మూరాఖిబ్" అంటే పరిశీలకుడు – అల్లాహ్ చూస్తున్నాడు, ఈ భావం మనసులో ఉంటే, మానవుడు ఇతరులను కష్టపెట్టే, ప్రలోభపెట్టే కార్యాలకు దూరంగా ఉంటాడు. ఉదాహరణకు ముహమ్మద్ ﷺ మరియు ఆయన భార్యల (విశ్వాసుల తల్లుల) జీవితం మరియు ప్రళయ దినాన ప్రశ్నించబడే భయం. 'ఫమై యామల్ మిస్ఖాల ............మాలికీ యౌమిద్దీన్' భావం, మనిషిని బాధ్యునిగా చేస్తుంది మరియు జీవితం సులభమైపోతుంది, ఇన్ షా అల్లాహ్.

4) తసామహ్ – ఒకరు ఇంకొకరి కోసం సులభం, మెత్తదనం మరియు మన్నించే స్వభావం కలిగి ఉండాలి.

5) మతా ఘురూర్ నుండి రక్షణ పొందాలి, ఎల్లప్పుడూ వాస్తవ ప్రపంచం ప్రకారం ఆలోచించాలి మరియు కాల్పిక ప్రపంచానికి దూరంగా ఉండాలి, కాల్పిక ప్రపంచం మోసపూరితమైనది, ఈ ప్రపంచం మోసపూరితం, ఇక్కడ ప్రతి ఒక్కటి దొరకడం కష్టం, కేవలం స్వర్గంలో మాత్రమే అన్ని ఎలాంటి హద్దు మరియు లెక్క లేకుండా లభిస్తాయి, ఈ ప్రపంచం మతా ఉల్ ఘురూర్. వాస్తవిక ప్రపంచపు వనరుల్లో అల్లాహ్ పై నమ్మకం (తవక్కల్), దైవభీతి (తఖ్వా), నిజాయితీ (సిద్ఖ్), విశ్వాసం (అమానత్), పరిశుద్ధమైన మరియు సంతోషకర స్వభావం, ఖినాఅత్, ఓపిక, సహనం, తసామహ్, మఖాసిమత్ నుండి దూరం, మౌదత్, వాగ్దానం, ప్రేమ మరియు దయ, న్యాయం, చెడు నుండి రక్షణ, మంచిలో పాలుపంచుకోవడం.

6) తవాసిల్ సాదిఖ్ మా ఇస్తెమ్రార్, సంభాషణను ఆపకూడదు, ప్రతి సలహాలో ఒకరినొకరు సంప్రదించండి, ఒకరినొకరు తమ సహాయకుడు, శ్రేయోభిలాషి అని భావించాలి, స్వర్గం పొందడానికి ఒకరినొకరు సహాయ పడండి. అసంతోషం వల్ల మాటలు

ఆపేయడం, ఒకరినొకరు పట్టించుకోకపోవడం, అహంభావము, అహంకారం, అత్యాచారం, అసత్యం, నింద మోపడం, అనుమానం, ఒకరి గురించి పరిశోధించడం, బంధువులతో చెడు వ్యవహారం – సంసారిక జీవితానికి ఇవి విషపూరితమైనవి.

7) మన గురించి ఆలోచించకుండా సంతానం గురించి ఆలోచించాలి, మీ గొడవల వల్ల వారిపై చెడు ప్రభావం పడుతుంది, మానవ జాతి గురించి ఆలోచించాలి, మీ జీవితం ఏ మంచి కార్యాల్లో గడుస్తుంది లేదా ఏ చెడు కార్యాల్లో గడుస్తుందో గమనించండి.
మానవుడు జీవితాన్ని ఒక సంకల్పంతో గడిపితే చిన్న చిన్న గొడవలు అంతమైపోతాయి.
ఇంట్లో (ధార్మిక) జ్ఞానార్జన, వివేకం, చింతన చేయడం, ఖుర్‌ఆన్ అవగాహన, హదీసు అవగాహన, షరియత్ (ఇస్లామీయ చట్టం) అవగాహన ను ప్రోత్సహించడం.
జ్ఞానం పొందడం, అమలు చేయడం, ఇతరులను పరిశుద్ధపరచడం, సహనం పాటించడం మొదలైన వాటిపై పాటుపడడం.

8) మనోవిజ్ఞాన శాస్త్రవేత్తలు మరియు సామాజిక శాస్త్రవేత్తలు ఐదు విషయాలను చెబుతూ ఉంటారు :

1. నడవడికలో మెత్తదనం మరియు రాజీ పడటం, కఠిన వైఖరి మరియు కఠినత్వం ద్వార హక్కును పొందాలనుకోవడం నుండి దూరంగా ఉండాలి. కఠిన పరిస్థితిని చిరునవ్వు ద్వారా పరిష్కరించాలి. చిరు నవ్వు కోపాన్ని తగ్గిస్తుంది.
2. రోజువారి పనులకు విరుద్ధంగా ఏదైనా సంతోషకరమైన వాతావరణాన్ని స్థాపించాలి, ధర్మపు (హలాల్) పద్ధతుల్లో కొత్త నడవడికను అవలంబించాలి.
3. తవాసీల్ – బంధాలను త్రెంచకూడదు.
4. ----------- (ప్రతి ఒక్కరు ఎదుటివారిని గౌరవించాలి).
5. అల్ సిఖా (ఒకరిపై ఇంకొకరికి పూర్తి నమ్మకం, పూర్తి విశ్వాసం, మన సాంసారిక జీవితాన్ని దృఢం చేస్తుంది. అలాగే అనుమానాలు, అపోహలు సాంసారిక జీవితాన్ని అణచివేస్తాయి.

- భార్యాభర్తల కఠిన వైఖరికి ఉపాయం :

1) అసూయ, కఠినత్వం ప్రశంసించదగ్గ విషయాల్లో సమంజసమే, కాని ఖండించే మరియు నిందించే విషయాల్లో సమంజసం కాదు.
2) కఠినత్వం పెద్దరికం కాదు, బలహీనతకు చిహ్నం. తన బలహీనతను దాచిపెట్టడానికి స్త్రీ పురుషులు దీన్ని వాడుతారు.
3) పరిస్థితులకు మరియు ఇతరులకు అనుకూలంగా మలచుకోలేని వారు కఠినత్వాన్ని అవలంబిస్తారు.
4) కఠినత్వం ద్వారా బంధాలు తెగుతాయి, కాని క్షమించే గుణం వల్ల బంధాలు దృఢ పడుతాయి.
5) ఒక్కోకప్పుడు కఠినత్వం వారసత్వంలో లభిస్తుంది కాని మనిషి దాన్ని సరిగ్గా అర్థం చేసుకోలేకపోతాడు. కావున దీనిపై కష్టపడి మంచి – చెడుల మధ్య వ్యత్యాసం తెలుసుకోవాలి.
6) ప్రేమ లభించని దంపతులే దీని బారిన పడతారు.
7) సంభాషణ (discussion) ద్వారా దీన్ని పరిష్కరించవచ్చు. ఇలాగే దుఆ ద్వారా కూడా పరిష్కారం లభిస్తుంది. పెద్దతనం

చలాయించి పరిష్కారం పొందలేము. సంభాషణ ద్వారా ప్రతి సమస్యకు పరిష్కారం లభిస్తుంది.

8) కోపాన్ని దిగమ్రింగితే, కోపాన్ని అణచుకునే స్వాభావం ఏర్పడుతుంది.

9) అహంకారం చెడు ఫలితాన్ని ఇస్తుంది. ఫిరౌన్, ఆద్, సమూద్, లూత్ జాతి, నూహ్ జాతి వారి పరిణామం ఏమయింది? దీనిపై దృష్టి పెడితే అహంకారంపై నియంత్రణ వస్తుంది. అల్లాహ్ స్తోత్రాన్ని మరియు దైవప్రవక్త ముహమ్మద్ ﷺ అనుసరణను తప్పనిసరి చేసుకోండి. దయను అవలంబించండి.

**(30:21)**

ఇబ్నె ఖయ్యిం రహిమహుల్లాహ్ ఇలా సెలవిచ్చారు :

హానికరమైన నాలుగు వ్యాధుల నుండి రక్షణ పొందాలి : 1. అహంకారం, 2. అసూయ, 3. అతి, ఉధృతం, 4. కామం.

నోట్: పెళ్లి విద్య అభ్యసించడం తప్పనిసరి. **"తలబుల్ ఇల్మి ఫరీజతన్ అలా కుల్లి ముస్లిం" (ఇబ్నె మాజహ్: 224)** కారణంగా ఈ విద్య : భార్యాభర్తల హక్కులు, ధర్మం మరియు అధర్మం, అనుమతించబడినవి మరియు నిషేధించబడినవి మధ్య వ్యత్యాసం

తెలుస్తుంది. ఈ విద్య ద్వారా మనిషి ఇస్లామీయ చట్ట ప్రకారం చేసే స్నానం (ఘుస్ల్), పవిత్రత (తహారత్) షరతులు, దీనితో పాటు సంసార షరతులు కూడా నేర్చుకుంటాడు. వీటిని ధార్మిక విద్వాంసుల ద్వార తెలుసుకోవాలి.

నోట్ 2 : పెళ్లి యొక్క పారిభాషిక అర్థం : నికాహ్ (పెళ్లి) అరబీ పదం, ------- లో నుండి వస్తుంది, దీని అర్థం అడవి లేదా ఉద్యానవనం, ఇందులో చెట్టు కొమ్మలు ఒకటిలో మరొకటి అల్లుకుంటూ పోతాయి. పెళ్లి ద్వారా అపరిచిత స్త్రీ పురుషులు ఒకటౌతారు. వారి మధ్య లైంగిక బంధం ఏర్పడుతుంది.

"------------" ద్వారా సంభోగం మరియు నికాహ్ (పెళ్లి) హేతువులు రెండూ తీసుకోబడతాయి. **(ఫత్ హుల్ బారీ లా బిన్ హజర్: 108/9)**

- ఆలోచించే ఘడియ మరియు పాఠం :

మనము సులభమైన దాన్ని కష్టతరం చేశాము. పెళ్లి కోసం అనవసర పోకడలు, ఆచారాలు సృష్టించి, వాటి ఖర్చు కోసం డబ్బులు పోగు

చేయడానికి అనేక సంవత్సరాలు కష్టపడతాము మరియు పెళ్లి వల్ల తీసుకున్న అప్పులను తీర్చడానికి మరి కొన్ని సంవత్సరాలు పడతాయి. ఇది పెళ్లియా లేక శిక్షనా.

**ఉమర్ దరాజ్ మాంగ్ కే లాయే థే చార్ దిన్ దో ఆర్జూ మే కట్ గయే దో ఇంతెజార్ మే**

ఇది ఒక ఉర్దూ సామెత.
నోట్ : పెళ్లి ద్వారా బంధాలు ఏర్పడుతాయి, కావున తల్లిదండ్రుల హక్కులు మరియు ఇతర బంధువుల హక్కులు గుర్తు చేయబడుతున్నాయి.
అల్లాహ్ దయ తరువాత మీ తల్లిదండ్రుల ప్రేమ, వాత్సల్యం వల్ల మీరు పెళ్లి చేసుకునే వయసుకు చేరుకున్నారు. అల్లాహ్ కు కృతజ్ఞత చూపండి, అలాగే తల్లిదండ్రులకు కూడా కృతజ్ఞులుగా ఉండండి.

- తల్లిదండ్రుల హక్కులు :

1) తల్లిదండ్రులను గౌరవించండి. **(సూరా బనీ ఇస్రాయీల్:23,24)**
2) తల్లిదండ్రుల ఆజ్ఞ శిరసావహించాలి. **(సూరా లుఖ్మాన్:14,15)**

3) తల్లిదండ్రులతో ఉత్తమ వ్యవహారం చేయాలి. **(సునన్ అబూ దావూద్:5143, సహీహ్)**
4) తల్లిదండ్రుల అవసరాలను దృష్టిలో పెట్టుకోవాలి. **(సూరా బఖరహ్:215)**
5) తల్లిదండ్రులను తిట్టకూడదు (అపశబ్దాలు వాడకూడదు). **(సహీహ్ ముస్లిం:313)**
6) తల్లిదండ్రుల ముక్తి, మోక్షం కోసం దుఆ చేయాలి. **(సూరా బనీ ఇస్రాయీల్:23,24)**

- **తల్లిదండ్రులకు కష్ట పెట్టె పనులు, వాటి నుండి దూరంగా ఉండాలి :**

1) వారిని ఏడిపించకూడదు.
2) వారిని భయపెట్టడం.
3) వారి మనస్సుల్లో దుఃఖం నింపడం.
4) వారికి కళ్ళు చూపెట్టడం.
5) వారి అవిధేయత చేయడం.
6) వారి మాటను తిరస్కరించడం.
7) మన వ్యక్తిగత సమస్యలను వారికి చెప్పి కష్టపెట్టడం.
8) వారితో పిసినారితనం చేయకూడదు.
9) వారిపై చేసిన ఉపకారాలు గుర్తు చేయడం.
10) వారి చావు కోరడం. (-----------)

- **సంబంధాల ప్రాముఖ్యత :**

  - బంధాలు అల్లాహ్ సృష్టించాడు, ఇది అల్లాహ్ పెద్ద కృప. కావున వీటిని కలిపి ఉంచాలని గట్టిగా తాకీదు చేయబడింది, ఇలా సెలవీయబడింది : "తమ సంపాదనలో సమృద్ధి కోరే వారు, మరియు ప్రపంచంలో ఎక్కువ కాలం ఉండాలనుకునేవారు (ఎక్కువ కాలం జీవించాలనుకునేవారు) తమ సంబంధాలను కాపాడుకోవాలి." **(సహీహ్ బుఖారీ:5985)**

    "దయ చూపే వారిపై అల్లాహ్ దయ చూపుతాడు, కావున మీరు భూమిపై ఉన్న వారిపై దయ చూపండి, ఆకాశంపై ఉన్న వాడు మీపై దయ చూపుతాడు." **(సునన్ అబూ దావూద్:4941)**

  - ఉత్తమ వ్యవహారం వాస్తవంగా, బంధాలు తెగిపోయేటప్పుడు వాటిని దృఢ పరచడం, దీని గురించి ఇలా అనబడింది :

"ఆ వ్యక్తి ఉత్తమ వ్యవహారం చేయలేడు, ఎవడైతే తనతో ఉత్తమ వ్యవహారం చేశారని బదులుగా చేస్తాడో, అసలు ఉత్తమ వ్యవహారం చేసే వాడు ఎవడంటే, తనతో తన సంబంధీకులు చెడు వ్యవహారం చేసిననూ, వారితో ఉత్తమంగా మెలిగేవాడు." **(సహీహ్ బుఖారీ:5991)**

- ఎవరైతే బంధాలను దృఢ పరచడంలో ఉంటాడో, వాడికి అల్లాహ్ సహాయం అందుతుంది :
  "ఓ దైవప్రవక్తా ﷺ ! నా బంధువులు కొందరు ఉన్నారు, నేను వారితో కలుస్తాను, కాని వారు నాతో దూరంగా ఉంటారు, నేను వారితో మంచిగా మెలుగుతాను, వారు నాతో చెడుగా వ్యవహరిస్తారు."
  దైవప్రవక్త ﷺ సెలవిచ్చారు : నీవు చెప్పిందే నిజమైతే, నీవు వారి ముఖంపై మట్టి కొట్టావు, నీవు ఇలాగే వ్యవహరించేంత వరకు అల్లాహ్ తరఫున నీ కోసం తప్పనిసరిగా ఒక సహాయకుడు (దైవదూత) ఉంటాడు. **(సహీహ్ ముస్లిం:2558)**

- తెగత్రెంపులు చేసేవాని కొరకు హెచ్చరిక చేయబడింది :
  "బంధాలు అర్ష్ (అల్లాహ్ సింహాసనం) కు వేలాడుతున్నాయి, కావున అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : నిన్ను కలిపినవాడిని నేను కలుపుతాను మరియు నిన్ను విడదీసేవాడిని నేను విడదీస్తాను."
  **(సహీహ్ బుఖారీ:5988)**
  "బంధాలను తెంపే వారు స్వర్గంలో ప్రవేశించలేరు." **(సహీహ్ బుఖారీ:5984)**
  "ఇతరులపై దయ చూపని వాడిపై అల్లాహ్ దయ చూపడు." **(సహీహ్ బుఖారీ:7376)**
  "కేవలం దౌర్భాగ్యుడి మనసు నుండి తప్ప ఇతరుల మనసు నుండి దయ తీసివేయబడదు." **(సునన్ తిర్మిజి:1923)**

**❖ సంతానం కోసం చేసే దుఆలు :**

**సంతానం కోసం దుఆ మరియు చెడు దృష్టి నుండి రక్షణ :**

1) **రబ్బనా హబ్ లనా మిన్ అజ్వాజినా వ జుర్రియాతినా ఖుర్రత ఆయున్ వజ్ అల్నా లిల్ ముత్తఖీన ఇమామ. (సూరా ఫుర్ఖాన్:74)**

అనువాదం : "ఓ మా ప్రభూ ! నువ్వు మా భార్యల ద్వారా, మా సంతానం ద్వారా మా కళ్ళకు చలువను ప్రసాదించు. మమ్మల్ని దైవ భక్తిపరుల (ముత్తఖీన్ ల) నాయకునిగా చేయి."

2) **రబ్బిజ్ అల్నీ ముఖీమత్ సలాతి వ మిన్ జుర్రియాతి, రబ్బనా వ తఖబ్బల్ దుఆ. (సూరా ఇబ్రాహీం:40)**

అనువాదం : "నా ప్రభూ ! నన్ను నమాజును నెలకొల్పేవానిగా చెయ్యి. నా సంతతి నుండి కూడా (ఈ వ్యవస్థను నెలకొల్పే వారిని నిలబెట్టు). నా ప్రార్థనను ఆమోదించు."

3) **వజ్ నుబ్నీ వ బనియ్యి అన్ తాబుదల్ అస్నాం. (సూరా ఇబ్రాహీం:35)**

అనువాదం : "నన్నూ నా సంతానాన్ని విగ్రహ పూజ నుంచి కాపాడు."

**రబ్బీ హబ్లీ మినస్సాలిహీన్ (సూరా సాఫాత్:100)**

అనువాదం : "నా ప్రభూ ! నాకు గుణవంతుడైన కుమారుణ్ణి ప్రసాదించు."

4) **రబ్బి హబ్లీ మిల్లదున్క జుర్రియ్యతి తయ్యిబహ్, ఇన్నక సమీ ఉద్ దుఆ. (సూరా ఆలె ఇమ్రాన్:38)**

అనువాదం : "ఓ నా ప్రభూ ! నీ వద్ద నుండి నాకు మంచి సంతానాన్ని ప్రసాదించు. నిస్సందేహంగా నీవు మొరను ఆలకించే వాడవు."

5) **రబ్బి అజ్జిని అన్ అష్కుర్ నేమత కల్లతీ అన్ అంత అలయ్య వ ఆలా వాలిదయ్య వ అన్ ఆమల్ సాలిహా తర్జ వ అస్లిహ్ లీ ఫి జుర్రియ్యతి ఇన్నని తుబ్తు ఇలైక వ**

**ఇన్నని మినల్ ముస్లిమీన్. (సూరా అహ్కాఫ్:15)**

అనువాదం : "నా ప్రభూ ! నీవు నాపై, నా తల్లిదండ్రులపై కురిపించిన అనుగ్రహ భాగ్యాలకు గాను కృతజ్ఞతలు తెలుపుకునే, నీ ప్రసన్నతను చూరగొనే విధంగా సత్కార్యాలు చేసే సద్బుద్ధిని నాకు ప్రసాదించు. ఇంకా నా సంతానాన్ని కూడా సజ్జనులుగా తీర్చిదిద్దు. నేను నీ వైపునకే మరలుతున్నాను. నేను నీ విధేయుల్లో ఒకణ్ణి."
నోట్ : అల్లరి పిల్లలను మంచి వారిగా తీర్చిదిద్దడానికి ఈ దుఆ చాలా ప్రయోజనకరమైనది, బి ఇజ్ నిల్లాహ్ (అల్లాహ్ తలచుకుంటే).

## 6) పిల్లలపై రుఖయ్యా చేస్తూ ఉండాలి :

**అఊజు బి కలిమాతిల్లాహిత్తామ్మహ్, మిన్ కుల్లి శైతాని వ హామ్మహ్, వ మిన్ కుల్లి ఐనిన్ లామ్మహ్. (సహీహ్ బుఖారి:3371)**

అనువాదం : ప్రతి షైతాన్ నుండి, ప్రతి విషపూరితమైన జంతువు నుండి, నష్టం చేకూర్చే ప్రతి చెడు దృష్టి నుండి నేను అల్లాహ్ పూర్తి వచనాల ద్వారా అల్లాహ్ రక్షణ కోరుతున్నాను.

## 7) పిల్లల శిక్షణ మంచిగా చేయాలి :

పిల్లల  శిక్షణ పెళ్లికి ముందు దంపతుల ఎంపిక సమయంలోనే మొదలవుతుంది. ఇబ్నె ఖయ్యిం రహిమహుల్లాహ్ ఇలా అన్నారు: ఎవరైతే తమ పిల్లల శిక్షణను తేలిగ్గా తీసుకున్నారో వారు పెద్ద పొరపాటు చేశారు, ఎందుకంటే పిల్లల్లో అధిక శాతం ఘర్షణా భావం తల్లిదండ్రుల వల్ల వస్తుంది, వారు ఇందులో అశ్రద్ధ చూపి ధార్మిక (ఇస్లామీయ) బోధనలను బోధించకపోతే, వారి సంతానం స్వయంగా తమకు గాని లేదా తమ తల్లిదండ్రులకు గాని ఎలాంటి మేలు చేయలేరు. ఒక తండ్రి తన కొడుకును అతని చెడు వ్యవహారంపై కోప్పడితే, అతడు ఇలా అన్నాడు : నాన్నగారు ! నా చిన్నతనంలో మీరు నా హక్కును నెరవేర్చలేదు, కావున నేను పెద్దవాడినై మీకు అవిధేయత చూపాను, మీరు

నన్ను చిన్నతనంలో వృధా చేశారు, ఇప్పుడు నేను మిమ్మల్ని వృధా చేస్తున్నాను.
ఒక ముఖ్యమైన విషయం ఏమిటంటే, శిక్షణ హత్య (మంచి శిక్షణ ఇవ్వకపోవడం) శారీరక హత్య కంటే ఘోరమైనది. **(సూరా బఖరహ్:191)**

- **పిల్లల శిక్షణ మంచిగా చేయని పరిణామం (నష్టాలు) :**

1. తల్లిదండ్రులు తమ మరణం తరువాత పిల్లల దుఆలను పొందలేరు.
2. అలాంటి తల్లిదండ్రులు సమాజంలో గౌరవాన్ని కోల్పోతారు.
3. వివిధ పరిస్థితుల్లో తల్లిదండ్రులు సిగ్గు పడాల్సి వస్తుంది.
4. వృద్ధాప్యంలో పిల్లల వల్ల శాంతి కరువైపోతుంది మరియు వారి మోసానికి గురవుతారు.
5. వారసత్వం కోసం పిల్లల మధ్య గొడవలు జరుగుతాయి.
6. మంచి శిక్షణ పొందని పిల్లలు తమ సంసారిక జీవితాన్ని పాడుచేసుకుంటారు.

7. భర్తతో ఉన్న సమస్యలు అలాగే ఉంటాయి మరియు పెరుగుతాయి.
8. జాతి, సమాజం యొక్క వనరులు నష్టమైపోతాయి.
9. ప్రళయ దినాన అల్లాహ్ ముందు దోషిగా నిలబడాల్సి వస్తుంది.
10. తమ పిల్లలకు మంచి శిక్షణ ఇవ్వని తల్లిదండ్రులు మోసగాళ్ళు.
11. దుఆ జ్ఞాపకం లేని వాడు తన తండ్రి శవంపై ఏమని దుఆ చేస్తాడు?

- **బంధాల్లో ప్రేమ ఎలా పుట్టించాలి? (------)**

1. ఒకరికొకరు సలాం చేయాలి. **(ముస్లిం:54)**
2. బంధువులను కలవడానికి వెళ్ళాలి. **(ముస్లిం:2567)**
3. బంధువుల వద్ద వచ్చిపోవటాన్ని మామూలు చేసుకోవాలి. **(సూరా లుఖ్మాన్:15)**
4. వారితో మాట్లాడుతూ ఉండాలి. **(ముస్లిం:2560)**
5. వారికి దయ క్రుపలు చూపాలి. **(సునన్ తిర్మిజి:1924, సహీహ్)**
6. ఒకరికొకరు బహుమతులు ఇచ్చుకోవాలి. **(సహీహ్ జామె:3004)**

7. వారు విందుకు పిలిస్తే స్వీకరించాలి. **(ముస్లిం:2162)**
8. వారు మీ ఇంటికి అతిథులుగా వస్తే, వారిని ఆదరించాలి. **(తిర్మిజి:2485, సహీహ్)**
9. వారిని తమ దుఆలో గుర్తు పెట్టుకోవాలి. **(ముస్లిం:2733)**
10. పెద్దవారైతే వారిని గౌరవించాలి. **(సునన్ అబూ దావూద్:4943, సునన్ తిర్మిజి:1920, సహీహ్)**
11. చిన్న వారైతే వారిపై కృప చూపాలి. **సునన్ అబూ దావూద్:4943, సునన్ తిర్మిజి:1920, సహీహ్)**
12. వారి సంతోషంలో మరియు దుఃఖంలో పాలుపంచుకోవాలి. **(సహీహ్ బుఖారీ:6951)**
13. వారికి ఏదైనా విషయంలో మీ సహాయం అవసరపడితే వారికి సహాయం చేయాలి. **(సహీహ్ బుఖారీ:6951)**
14. ఒకరికొకరు శ్రేయోభిలాషి అవండి. **(సహీహ్ ముస్లిం:55)**
15. వారు సలహా కోరితే వారికి సలహా ఇవ్వండి. **(సహీహ్ ముస్లిం:2162)**
16. పరస్పరం సంప్రదించుకోవాలి. **(సూరా ఆలె ఇమ్రాన్:159)**

17. పరస్పరం చాడీలు చెప్పుకోకండి. **(సూరా హుజురాత్:12)**
18. ఒకరిపై ఒకరు హాస్యం చేయకండి. **(-----)**
19. ఒకరి వెనుక వారి గురించి చెడుగా మాట్లాడకూడదు. **(-----)**
20. చాడీలు చెప్పకూడదు. **(సహీహ్ ముస్లిం:105)**
21. చెడు పేర్లతో పిలవకూడదు. **(సూరా హుజురాత్:11)**
22. దోషాలు తీయకూడదు. **(సుఅన్ అబూ దావూద్:4875, సహీహ్)**
23. పరస్పరం సమస్యలను దూరం చేయండి. **(సుఅన్ అబూ దావూద్:4946, సహీహ్)**
24. పరస్పరం దయ చూపండి. **(సునన్ తిర్మిజి:1924, సహీహ్)**
25. ఇతరులకు కష్ట పెట్టి ఆనందం పొందకూడదు. **(సూరా ముతఫ్ఫిఫీన్ బోధన)**
26. అధర్మమైన పోలిక చేయకూడదు. ఇతరులతో పోల్చి ఒకరిని చిన్నగా చూడడం మంచి అలవాటు కాదు. **(సహీహ్ ముస్లిం:2963)**
27. పుణ్య కార్యాల్లో పోటీపడడం సమంజసమే, కాని దాని సాకుగా తీసుకొని అహంకారం,

వ్యాజము చూపకూడదు. **(సూరా ముతఫ్ఫిఫీన్:26)**

28. దురాశకు దూరంగా ఉండాలి. **(సూరా తకాసుర్:1)**
29. త్యాగం గుణం కలిగి ఉండాలి. **(సూరా అల్ హషర్:9)**
30. ఎదుటివారిని మనకంటే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి. **(సూరా అల్ హషర్:9)**
31. హాస్యంలో కూడా ఎవరికీ కష్టం కలిగించకూడదు. **(సూరా అల్ హుజురాత్:11)**
32. ఇతరుల శ్రేయోభిలాషి అవ్వాలి. **(సహీహ్ ఉల్ జామె:3289, సహీహ్)**
33. గౌరవంగా సంభాశించాలి. సంభాషించేటప్పుడు కఠినంగా వ్యవహరించకూడదు. **(సూరా ఆలె ఇమ్రాన్:159)**
34. ఒకరి వెనుక మంచిగా మాట్లాడాలి. **(తిర్మిజి:2737, సహీహ్)**
35. కోపంపై నియంత్రణ ఉండాలి. **(సహీహ్ బుఖారీ:6116)**
36. పగ తీర్చుకునే భావాన మంచిది కాదు. **(సహీహ్ బుఖారీ:6853)**

37. ఇతరులను చిన్న చూపు చూడకూడదు. **(సహీహ్ ముస్లిం:91)**
38. అల్లాహ్ తరువాత ఒకరికొకరు కూడా కృతజ్ఞత చూపాలి. **(సునన్ అబూ దావూద్:4811, సహీహ్)**
39. ఎవరైనా వ్యాధిగ్రస్తులైతే పరామర్శించడానికి వెళ్ళాలి. **(తిర్మిజి:969, సహీహ్)**
40. ఎవరైనా మరణిస్తే వారి అంతిమక్రియల్లో పాలుపంచుకోవాలి. **(ముస్లిం:2162)**

పూలు తీసుకుంటే సువాసన వస్తుంది, మాలిన్యం తీసుకుంటే దుర్వాసన వస్తుంది, మంచి చెడు సమావేశాల ఉదాహరణ ఇలాంటిదే. సంబంధాలను మంచిగా నిర్వర్తించే సద్బుద్ధిని అల్లాహ్ మనకు ప్రసాదించుగాక.

- నోట్ : పెళ్లికి ముందు, పెళ్లి జరుగుతున్నప్పుడు మరియు పెళ్లి తరువాత విందుల పరంపర సాగుతుంది. కావున అందులో అల్లాహ్ నామస్మరణ మరియు దరూద్ పఠించే వాతావరణాన్ని కల్పించాలి :
- **సుబ్ హానక అల్లాహుమ్మ వబీ హందిక అష్ హదు అల్లాహ్ ఇలాహా ఇల్లా**

**అంత, అస్తఘ్ ఫిరుక వ అతూబు ఇలైక. (తిర్మిజి:3433)**
అనువాదం : “ఓ అల్లాహ్ ! నీవు పవిత్రుడవు, స్తోత్రాలన్నీ నీకు శోభిస్తాయి, నీవు తప్ప ఆరాధ్యులు ఎవరూ లేరు, నేను నీతోనే మోక్షాన్ని కోరుతున్నాను మరియు నీ వైపే మరలుతున్నాను.”

**అర్షద్ బషీర్ మదనీ గారికి Tv & ------ సిరీస్ లో అడగబడిన ప్రశ్నల జవాబులు**

**పెళ్ళికి ముందు మరియు పెళ్లి తరువాత 40 ప్రశ్నల జవాబులు**

**Shaikh Arshad Basheer Umari Madani**
Hafiz, Aalim, Faazil, Madina University, KSA. MBA
Founder & Director of AskIslamPedia.com
Chairman: Ocean The ABM School, Hyd.

## I. పెళ్ళికి ముందు

1. Booklet వ్రాయడానికి ముందు దాని భూమిక తెలియజేయండి?
2. పెళ్ళికి ముందు, జరుగుతున్నప్పుడు మరియు తరువాత భాగాలను బోధపరచండి?
3. పెళ్ళి నిర్దేశం ఏమిటి?
4. పెళ్లి ప్రాముఖ్యత, శ్రేష్టత మరియు ప్రేరేపణ తెలియజేయండి?
5. పెళ్లి నిర్ణయించే ముందు భార్యాభర్తల లక్షణాలు?
6. ఇస్తిఖారా మరియు సలహా గురించి తెలియజేయండి?
7. పెళ్ళిలో ఆలస్యం అవడానికి గల కారాలు ఏమిటి?
8. పెళ్లి సమస్యగా ఎందుకు మారింది?
9. మహ్రం మరియు నా మహ్రం మధ్య బేధం తెలుపండి?
10. పెళ్ళికి ముందు దూరంగా ఉండాల్సిన నిషేధితమైనవి ఏమిటి?

## II. పెళ్లి సమయంలో

11. పెళ్లి విధులు, షరతులు, అవశ్యకమైనవి, దైవప్రవక్త ﷺ ఆచారాలు, సిఫారసులు తెలియజేయండి?
12. పెళ్లి అప్పుటి ఆచారాలు మరియు బోధనలు తెలియపరచండి?
13. ఖుత్బా ఎ నికాహ్ ప్రముఖ బోధనలు తెలియజేయండి?
14. పెళ్లి ఎంత సులువైనది?
15. పెళ్లి షరతుల్లో ధర్మమైనవి మరియు అధర్మమైన విధాలు తెలియపరచండి?
16. పెళ్ళిలోని నిషేధాలు తెలియజేయండి?

## III. పెళ్లి తరువాత

17. పెళ్లి రాత్రి ఆచారాలు తెలియజేయండి?
18. వలీమా (విందు భోజనం) ఆదేశాలు వ్రాయండి?
19. ఘుస్ల్ (షరియా స్నానం) పద్ధతి తెలుపండి?
20. పెళ్లికి సంబంధించిన దుఆల అర్థం తెలపండి?
21. భార్యా భర్తల, తల్లిదండ్రుల మరియు బంధువుల హక్కులు తెలపండి?

22. పెళ్లి కొడుకు, పెళ్లి కూతురు లకు చేయబడ్డ బోధనలు తెలపండి?
23. పెళ్లి తరువాత రాబోయే సమస్యలపై వెలుగు వేయండి?
24. జగడాలు అణచి వేసే పద్ధతులు ఏమిటి?
25. ఫ్యామిలీ ప్లానింగ్ కు గల మూడు షరతులు ఏమిటి?
26. పెళ్లి తరువాత నిషేధాలు తెలపండి?
27. సఫలమైన పెళ్లి యొక్క మూల సూత్రాలు ఏమిటి?
28. భార్యా భర్తల మధ్య ప్రేమ మరియు దయ ఎలా ఉత్పన్నమవుతుంది?
29. కఠిన వైఖరి ని ఎలా నివారించాలి?
30. ప్రజల హక్కుల ప్రాధాన్యత తెలపండి?
31. బంధాలు త్రెంచితే కలిగే పాపం ఏమిటి?
32. ఉత్తమ నడవడిక ప్రాధాన్యతను తెలపండి?
33. పెళ్లి తరువాత తల్లిదండ్రుల హక్కుల విషయంలో వచ్చే లోపాన్ని ఎలా పరిష్కరించాలి? తల్లిదండ్రుల హక్కులను దృష్టిలో పెట్టుకొని చెప్పండి?
34. పెళ్లి తరువాత సంతానం కోసం చేసే దుఆలు? మరియు సమస్యల్లో ఉన్న వారి కోసం చేసే రుఖయా ఏమిటి?

35. పిల్లల శిక్షణ ఎప్పటి నుండి మొదలవుతుంది?
36. ప్రస్తుత కాలంలో పిల్లల శిక్షణలో ఎదురయ్యే సమస్యలకు ఐదు పరిష్కారాలు తెలుపండి?
37. పిల్లల శిక్షణ మంచిగా చేయకపోతే కలిగే నష్టాలు ఏమిటి?
38. అనుబంధాల్లో ప్రేమ ఉత్పన్నం చేసే 40 మూల సూత్రాలను తెలపండి?
39. పెళ్లి సభలోని ఆచారాలు ఏమిటి?
40. పెళ్లిని సులభం చేయనిచో తలెత్తే సమస్యలు ఏమిటి?

AskIslamPedia

GATEWAY FOR ISLAMIC INFORMATION

Free Online Islamic Encyclopedia